



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, అక్టోబరు 24, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# 70 వేలమంది కార్మికులకు ప్రతినెలా 2 వేల పింఛన్

## గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ పిలుపు




హైదరాబాద్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఓబీసీ మంత్రిత్వశాఖను ఎందుకు ఏర్పాటుచేయడంలేదని ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. 'మోదీ ప్రభుత్వంలో ఇప్పటివరకు బలహీనవర్గాలకు మంత్రిత్వశాఖనే లేదు. బీజేపీలో ఓబీసీ మోర్చా ఉన్నది. దానికి మన రాష్ట్రానికి చెందిన నాయకుడు డాక్టర్ లక్ష్మణ్ కన్వీనర్‌గా ఉన్నడు. పార్టీలో ఓబీసీ విభాగం ఉన్నప్పుడు.. మరి ప్రభుత్వంలో ఎందుకు ఓబీసీశాఖ ఉండదు?' అని కేటీఆర్ నిలదీశారు. రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో ఆదివారం జరిగిన గౌడ ఆత్మీయసమ్మేళనానికి మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఓబీసీ శాఖ ఉన్నదని.. మరి కేంద్రంలో ఎందుకు ఆ శాఖను ఏర్పాటుచేయరని, ఇదేం నీతి.. అని ఆయన ప్రశ్నించారు. 'కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని టీఆర్ఎస్ సుదీర్ఘకాలంగా పోరాడుతున్నది. 2004 డిసెంబర్ 18న కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు.. ఆర్ కృష్ణయ్య, వకుళాభరణం కృష్ణమోహన్‌లను వెంటబెట్టుకుని స్వయంగా ప్రధానమంత్రి దగ్గరకు తీసుకుపోయి మంత్రిత్వశాఖ ఏర్పాటుపై గంటన్నరపాటు మాట్లాడారు. కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఉన్నప్పుడే దేశంలో 50 శాతానికి పైగా ఉన్న బలహీనవర్గాలకు లాభం చేకూరుతుందన్నది కేసీఆర్ నిశ్చితాభిప్రాయం' అని కేటీఆర్ గుర్తుచేశారు. మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేయలేని బీజేపీ.. బలహీన వర్గాల సంక్షేమాన్ని ఏం పట్టించుకుంటుందని విమర్శించారు. బలహీన వర్గాలపై బీజేపీకి ఉన్నది కపట ప్రేమనా, వారు కార్చేది మొసలి కన్నీళ్లా అనేది ప్రజలే ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పిచ్చి మాటలు, గబ్బు పనులు తప్పితే ఎనిమిదేండ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిన మంచిపని ఒక్కటైనా లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఒక్క మంచిపని చేయనోడు.. ఒక్క పథకం ఇవ్వనోడు.. 8 ఏండ్లలో కనీసం ఏం పనిచేసినవంటే చెప్పచేతగానోళ్లు రాష్ట్ర ప్రభుత్వం మీద మాత్రం ఏవేవో మాట్లాడుతున్నరని కేటీఆర్ మండిపడ్డారు.

### గౌడన్నలకు బరాబర్ చేస్తున్నం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కులవృత్తులు ధ్వంసమైతే.. తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్కటిగా వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రతి వర్గానికి, ప్రతి కులానికి, ప్రతి కులవృత్తికి న్యాయంచేసే దిశగా సంక్షేమ కార్యక్రమాలను టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. గౌడన్నలకు కూడా ఎన్నో మంచి పనులు చేశామని అన్నారు. రాష్ట్రంలో 2,29,852 మంది గీతకార్మికులు ఉండగా.. టీఎస్టీలో 4,181 మంది, టీఎఫ్‌టీల్లో 3,559 మంది సభ్యులుగా కొనసాగుతున్నారని తెలిపారు. యాభై ఏండ్లు పైబడిన 70వేల మంది గీత కార్మికులకు నెలనెలా 2వేల పింఛన్ అందిస్తున్నామని, దేశంలో మరెక్కడా ఈ తరహా సాయం అందడం లేదని కేటీఆర్ వివరించారు. గీత కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే, ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నామని.. పది రోజుల్లోనే సాయమందేలా నిబంధనలను మరింత సులభతరం చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 4,092 మంది గీతవృత్తి దారుల కుటుంబాలకు దాదాపు రూ.30 లక్షలను నష్టపరిహారంగా అందజేసినట్టు వివరించారు. గౌడన్నలకు వైన్స్ దుకాణాల్లో 15 శాతం రిజర్వేషన్ కల్పించామని, సొసైటీలకు అవకాశం కల్పించి ఎక్కువమంది లబ్ధిపొందేలా అవసరమైన సవరణల కోసం సీఎం కేసీఆర్‌తో చర్చిస్తామని కేటీఆర్ హామీఇచ్చారు. చెట్ల పన్నును రద్దు చేసిన ఏకైక రాష్టంగా తెలంగాణ నిలుస్తుందని, గతంలో ఉన్న రూ.16 కోట్ల పాత బకాయిలను రద్దు చేయడంతోపాటు 8 కోట్ల రూపాయల కల్లుగీత రకం పాత బకాయిలను కూడా రద్దు చేశామని కేటీఆర్ తెలిపారు. 2019లో నీరా పాలసీని తేవడంతోపాటు మూతబడిన కల్లు డిపోలను తెరిపించి.. హైదరాబాద్ చుట్టూ ఉన్న నల్లగొండ, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా గౌడన్నలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడిందని కేటీఆర్ గుర్తుచేశారు. రాష్ట్రంలో కల్లుగీత లైసెన్సుల రెన్యూవల్‌ను పదేండ్లకు పెంచామని తెలిపారు. హరితహారంలో 5 కోట్ల తాటి, ఈత, ఖర్జూర మొక్కలను ప్రతి గ్రామ పంచాయతీలో, చెరువుగట్లమీద నాటించామని పేర్కొన్నారు. 2019లో నీరా పాలసీని తెచ్చి ఎక్కువ మందికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు.

## నేను గొర్ల పైసలు అడ్డుకున్నట్లు ప్రమాణం చేస్తవా?



హైదరాబాద్ : "మునుగోడులో గొల్ల కురుమలకు గొర్ల పైసలు అడ్డుకున్నట్లు, నేను ఈసీకి లేఖ రాసినట్లు టీఆర్ఎస్ వాళ్లు ప్రచారం చేస్తున్నరు. నేను గొర్ల పైసలు అడ్డుకోలేదు. పేదలకు వచ్చే పథకాలను అడ్డుకునే తత్వం కాదు నాది. ఈ విషయంపై తడిబట్టలతో నా భార్యా పిల్లలతో కలిసి దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తా.. నువ్వు సిద్ధమా?" అని సీఎం కేసీఆర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాల్ చేశారు. హుజూరాబాద్ ఉప ఎన్నిక టైమ్‌లో కూడా తాను దళిత బంధు ఆపినట్లు, ఈసీకి లేఖ రాసినట్లు ప్రచారం చేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో ఉంటున్న మునుగోడు ఓటర్లతో ఆదివారం నాగోల్‌లో ఆత్మీయ సమ్మేళనంలో సంజయ్ మాట్లాడారు. మునుగోడులో ధర్మయుద్ధం జరుగుతోందన్నారు. "పోటీ చేస్తున్న అభ్యర్థులను బేరీజు వేసుకోండి. మునుగోడులో ఆపదలో ఆదుకుంటూ ప్రజలకు మంచి చేస్తున్న మొనగాడు గెలవాలా? గడీల పాలనలో కేసీఆర్ మోచేతి నీళ్లు తాగేటోడు గెలవాలా? ఆలోచించి ఓటేయండి" అని సూచించారు.

### కేసీఆర్.. చెల్లని రూపాయి

కాంగ్రెస్‌కు టీఆర్ఎస్ ఆర్థిక సాయం చేస్తోందని, టీఆర్ఎస్ ఇచ్చే నిధులతోనే కాంగ్రెస్ మునుగోడు బైపోల్ ప్రచారం చేస్తోందని సంజయ్ ఆరోపించారు. కమ్యూనిస్టులు ఎర్ర గులాబీలుగా మారిపోయారని, సీపీఐ జాతీయ మహా సభలకు టీఆర్ఎస్ నిధులు సమకూర్చినట్లు తమవద్ద సమాచారం ఉందన్నారు. రాష్ట్రంలో ఏ సర్వే చూసినా బీజేపీ గెలుపు ఖాయమని నివేదికలు చెబుతున్నాయని, టీఆర్ఎస్ సోషల్ మీడియా మాత్రం ఫేక్ వార్తలు క్రియేట్ చేస్తోందని విమర్శించారు. కేసీఆర్ ఇప్పుడు తెలంగాణలో చెల్లని రూపాయని, ఇక్కడ ఆయన పనైపోయిందని, ఇక బీఆర్ఎస్‌ను ఇతర రాష్ట్రాల్లో పట్టించుకునేదెవ్వరని ప్రశ్నించారు. టీఆర్ఎస్ గెలవాలని ఆ పార్టీ నేతలకే లేదన్నారు. "కేసీఆర్ కొడుకు పిరికిపంద. ఆయన అక్రమాలపై నేను మాట్లాడితే భయపడుతున్నడు. అందుకే నేను ఆయన గురించి మాట్లాడొద్దని కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకున్నడు" అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.





మునుగోడు ఉప ఎన్నికపై
మరిన్ని వార్తలు 4,5,7 పేజీల్లో


# రాష్ట్రంలోకి ప్రవేశించిన భారత్ జోడో యాత్ర

### తొలిరోజు వాసునగర్? వరకు 5.2 కి.మీ. నడిచిన రాహుల్
### దీపావళి సందర్భంగా యాత్రకు మూడు రోజులు బ్రేక్



మహబూబ్‌నగర్/ నారాయణపేట/మాగనూరు/ మక్తల్ : దేశం రెండు వర్గాలుగా విడిపోయిందని, సంపన్నులు ఓ వైపు ఉంటే.. సామాన్యులు, రైతులు, నిరుద్యోగులు, చిరు వ్యాపారులు మరో వైపు ఉన్నారని కాంగ్రెస్? ముఖ్య నేత రాహుల్?గాంధీ అన్నారు. అందరినీ ఒకే వర్గంలోకి తీసుకువచ్చి ఐక్య భారత్ ?నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. సెక్యులర్ దేశంలో ఆర్?ఎస్?ఎస్?, బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని ఆరోపించారు. హింస పెరిగిపోతున్నదని.. రైతులు, యువకులు, సామాన్యులకు న్యాయం జరగడం లేదని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యత పరిరక్షణ కోసం భారత్ జోడో యాత్రను చేపట్టామని, ఏ శక్తి కూడా యాత్రను అడ్డుకోలేదని ఆయన పేర్కొన్నారు. రాహుల్? చేపట్టిన 'భారత్? జోడోయాత్ర' ఆదివారం ఉదయం కర్నాటక రాష్ట్రం రాయచూర్? మీదుగా ఉదయం 8.35 గంటలకు మన రాష్ట్రంలోకి ఎంటర్ అయింది. అంతకుముందు కర్నాటక వైపు దేవసూగూర్? వద్ద ఉదయం 8 గంటలకు ఆయన ఓ హొటల్?లో బ్రేక్? ఫాస్ట్? చేశారు. అనంతరం నారాయణపేట జిల్లా మక్తల్? నియోజకవర్గంలోని కృష్ణా మండలం వద్ద కృష్ణా బ్రిడ్జి మీదుగా రాష్ట్రంలోకి అడుగు పెట్టారు. కర్నాటక పీసీసీ చీఫ్?శివకుమార్?జాతీయ జెండా, కాగడాను యాత్ర కొనసాగింపునకు చిహ్నంగా తెలంగాణ పీసీసీ చీఫ్? రేవంత్‌రెడ్డికి అందించారు. అక్కడి నుంచి యాత్ర తెలంగాణలోని వాసునగర్? మీదుగా 5.2 కిలోమీటర్ల వరకు సాగి, టై రోడ్డు వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. "మతశక్తుల నుంచి దేశాన్ని రక్షించుకోవడానికి, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి, ధరల నియంత్రణపై పోరాటానికి యాత్ర కొనసాగుతుంది. దేశ ప్రజలందరికీ సమాన న్యాయం, సమాన హక్కులు కల్పించడమే మా లక్ష్యం. దేశాన్ని ఏకం చేస్తం" అని అన్నారు.








దీపావళి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

**వార్త మిర్రర్ న్యూస్ ఛానల్**

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జి

9199 49222450

# ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో జంగారెడ్డిపల్లి తలకొండపల్లి బిజెపి కాంగ్రెస్ నేతలు చేరిక



## పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తించుకొని రక్తదానం శిబిరం ఏర్పాటు చేసిన రాచకొండ పోలీస్ సిబ్బంది

### ఎస్టీ సెల్ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయక్

మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం లోని ఎస్టి సెల్ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయక్ హైదరాబాద్ అంబర్ పేట్ లోని సిపిఎల్ మైదానంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి ఎస్.కె సమీర్, ఏసిపి నాగేంద్ర తో కలిసి మాడుగుల మండల వి ఆర్ ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్, మాడుగుల కానిస్టేబుల్ సుధాకర్, సాయిరాం, శివ నాయక్, వివేక్ కుమార్ నాయక్, రాకేష్ నాయక్ పాల్గొనడం జరిగింది

## మేకల రామకృష్ణ ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత

### జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తలకొండపల్లి



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇళ్ల నిర్మాణం లో భాగంగా ఈరోజు మేకలరామకృష్ణ తండ్రి పేరు వాసుదేవ్ ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఐరన్ సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన రామకృష్ణ కుటుంబ సభ్యులు వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాగిళ్ళ జగన్ వగ్గు శ్రీను సంపంగి శ్రీనివాస్ చింతోజు దామోదర్ ఎండి అంజత్ తదితరులు పాల్గొన్నారు



## పైళ్ళ శేఖర్ రెడ్డికి పాలాభిషేకం చేసిన టిఆర్ఎస్ నాయకులు

### యువజన విభాగం నాయకులు చింతకింది కిరణ్

యాదాద్రి వార్త మిర్రర్ : పోచంపల్లి నుండి కొత్తగూడెం వెళ్లే రోడ్డు కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు రవాణా సౌకర్యం కు ఇబ్బందులు పడుతున్న క్రమంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి నూతన రోడ్డు నిధులు మంజూరు చేయడంతో భువనగిరి టిఆర్ఎస్ నాయకులు పైళ్ళ శేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు చింతకింది కిరణ్ పరమేష్ కొండ శివకుమార్ పట్టణ యూత్ అధ్యక్షులు కొమ్ము శ్యామ్ ఉపాధ్యక్షులు కొండయ్య కిరణ్ సిద్దుల ప్రభాకర్ కైరం కొండ సాగర్ పాల్గొన్నారు.



## తెలకపల్లిలో కూలిన మట్టి ఇంటి పైకప్పు

### బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం.. ఉప సర్పంచ్ ఆర్.కృష్ణయ్య

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 23/10 : తెలకపల్లి మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రానికి చెందిన ఈటిక్యాల లక్మమ్మ మట్టి ఇంటి పై కప్పు ఆదివారం ఉదయం కూలిపోయి ఇంటి సామాగ్రి నిత్యవసర వస్తువులు బట్టలు మట్టిలో కలిసిపోయి నష్టం ఏర్పడిందని బాధితులు తెలిపారు విషయం తెలుసుకున్న గ్రామ ఉపసర్పంచ్ రెడ్డపాకుల కృష్ణయ్య మరియు గ్రామ యువకులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు వెంటనే పైఅధికారులకు ,మండల తాసిల్దార్ కు విన్నవించి బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటానని ఉప సర్పంచ్ ఆర్.కృష్ణయ్య హామీ ఇచ్చారు ఈ కుటుంబములోని లక్మమ్మ కు ఇటీవల పేన్షన్ తొలగింపుకావడంతో బాధిత కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది అదే విధంగా లక్ష్మమ్మ కుమారునికి మతిస్థిమితం లేదని వెంటనే అధికారులు స్పందించి పెన్షన్ పునరుద్ధరించాలని ప్రజా ప్రతినిధులు అధికారులు తక్షణమే బాధిత కుటుంబాన్ని అదుకోవలని డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని గ్రామ యువకులు కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తో పాటు గ్రామ యువకులు కొమ్ము వినయ్ రాకేష్ యస్వంత్ మల్లేష్. శ్రీకాంత్,అఖిల్,తదితరులు పాల్గొన్నారు

## అమంగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి



వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలోని తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ బిజెపి ముఖ్య నేతలు జంగారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ వరలక్ష్మి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో 50 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తలకొండపల్లి మండల్ రైతు కమిటీ అధ్యక్షుడు పద్మ నరసింహ పార్టీలో చేరిన వారి పేరులు పబ్బతి జంగయ్య, పబ్బతి మల్లేష్, చెన్నయ్య, రామస్వామి, శ్రీశైలం, రాజు, గిరి, మైసయ్య, సాలయ్య, బాలరాజు, లక్ష్మయ్య, దశరథం, శంకరయ్య, యాదిరెడ్డి, జంగయ్య, శ్రీను, మహేష్, చెన్నకేశవులు, శ్రీనివాసులు, వెంకటయ్య, మైసయ్య, లక్ష్మణ్, చెన్నయ్య, కృష్ణయ్య, రాజు, గోపాల్, ఎల్లయ్య, జంగయ్య, బాలస్వామి, నరసింహ, బాలరాజు, శ్రీశైలం, రాములు, కృష్ణయ్య, బక్కయ్య, కాశయ్య, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు


## గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా మార్చుకున్న కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరత్‌నాయక్

### మర్రిపల్లిలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్



కడ్తాల్ వార్త మీరు న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని మర్రిపల్లి గ్రామపంచాయతీలో సీసీ రోడ్డు పనులను గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక సర్పంచ్ భాగ్యమ్మ జంగయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయి అంటే అది కేవలం కేసీఆర్ ప్రభుత్వం వల్లనే జరుగుతున్నాయని ఆయన అన్నారు. అందులో భాగంగానే ఈరోజు మర్రిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, ఉప సర్పంచ్ సౌత నరసింహ, వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి, యాదమ్మ, నరసింహ గౌడ్, సుంకరి లక్ష్మమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షుడు, శ్రీపాతీ కృష్ణారెడ్డి, నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పై చదువు కొరకు గిరిజన విద్యార్థికి అండగా నిలిచిన తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్



### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగా రెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గ కడ్తల్ మండల%శీ% లోని పెద్ద వేములోని భావితాండ కు చెందిన రామావత్ లలిత రవీందర్ నాయక్ దంపతుల కుమార్తె ఉమేశ్వరి జాతీయ స్థాయిలో 2 ర్యాంక్ సాదించడం జరిగింది ముంబాయి త్రిబుల్ ఐటీలో సీట్ రావడం జరిగింది ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని అన్నగారి ముఖ్య అనుచరుడు తావుర్య నాయక్ ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ని కలవడం జరిగింది అన్ని వివరాలు తెలుసుకొని తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమ్మాయి చదువుల కోసం 10000-00 రూపాయలు సహాయం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఉమేశ్వరీ తండ్రి రవీంద్ర నాయక్ మాట్లాడుతూ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కి ఎప్పటికీ రుణపడి ఉంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వంశీ, శేఖర్ ,రాజు నాయక్, తావుర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మునుగోడులో టీఆర్ఎస్ విజయం

### బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



అమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి మునుగోడు ఉప ఎన్నికలలో బాగంగా టి ఆర్ ఎస్ పార్టీ జోరు సాగుతుంది ప్రతి గడపగడపకు చేరుకుంటున్న కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ మా పెద్ద కొడుకు కేసీఆర్ అంటూ అవ్వ, మేనమామ అంటూ నవ వధువు, కెసిఆర్ కిట్టు పంపే మా తోబుట్టువు చంద్రశేఖరుడు అంటూ, బాలింత కేసీఆర్ సార్ మా భరోసా అంటూ, వికలాంగులు మా ఆత్మ బంధువు కేసీఆర్ అంటూ రైతన్నలు గీత చేనేత సబ్బండ వర్గాల ప్రజలు చేయూతను అందిస్తున్న ఉద్యమ నేత బంగారు తెలంగాణ కేసీఆర్ అంటూ జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలతో మార్మోగుతున్న మునుగోడు ఈ కార్యక్రమంలో ఆమనగల్లు వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్ ,ఉప సర్పంచుల సంగం అధ్యక్షుడు గుమ్మకొండ రాజు, ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డే మోని శివకుమార్, కిరణ్, సతీష్, గోపి, మహేష్, రఘు శివ, బైరుపుల రాజు తదితరు పాల్గొన్నారు

## ఆమనగల్లో ఎస్ఐ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ శిబిరం

### స్నేహ హస్తం ఫౌండేషన్



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో పోలీస్ ఎస్ ఐ మరియు కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు స్నేహ హస్తం ఫౌండేషన్ ఆమనగల్లు ఆధ్వర్యంలో శారీరక పరీక్షలకు సంబంధించి ఈవెంట్లలలో శిక్షణ తరగతులను ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నల్గొండ జిల్లా విజిలెన్స్ సి ఐ అయినా గజ్జె చరమంద రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో ఆమనగల్ కు చెందిన పి ఈ టి అజీమ్ ఆధ్వర్యంలో 1600 మీటర్ల పరుగు షాట్ పుట్, లాంగ్ జంప్ లలో ఉచిత శిక్షణ కొనసాగుతుందని ఈ శిక్షణలో ఇప్పటివరకు 40 మంది పాల్గొన్నారని, ఇంకా ఎవరైనా కూడా ఈ ఉచిత శిక్షణలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు స్థానిక కళాశాల మైదానంలో కొనసాగుతుందని ఈ శిక్షణకు అవసరమైన అన్నిటిని హస్తం ఫౌండేషన్ సమకూర్చుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహం ఫౌండేషన్ అధ్యక్షులు తల్లోజు చంద్ర శేఖర్ మరియు పున్న వెంకటేష్, సీరాందాసు జగదీశ్వర్, చెరుకు తిరుమల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## మునుగోడులో బిజేపి విజయాన్ని ఎవరు ఆపలేరు: సినీనటి కవిత

వార్తా మిర్రర్, నిఘా ప్రతినిధి : మునుగోడులో ఎంతమంది మంత్రులు ఎమ్మెల్యేలు ప్రచారం చేసిన రాజగోపాల్ రెడ్డి విజయాన్ని ఆపలేరని సీనియర్ నటి కవిత నల్లగొండ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శైలజ తెలిపారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 96వ బూతులో బిజెపి నాయకుడు చిలువేరు జంగయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి రాజగోపాల్ రెడ్డి కి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలు కెసిఆర్ అహంకారానికి తెలంగాణ ఆత్మగౌరవానికి జరుగుతున్న ఎన్నికల ని తెలిపారు. ఒక ఉప ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మొత్తం మునుగోడులో ప్రచారం చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఓటమి భయంతోనే మంత్రులు, ఎమ్మెల్యేలు మునుగోడులో ప్రచారం చేస్తూ ఓటర్లను మభ్యపెట్టాలని చూస్తున్నారని తెలిపారు. ఎవరు ఎన్ని రకాలుగా ప్రయత్నించినా బిజెపి విజయాన్ని ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీలో రెబెల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆమనగల్లు మార్కెట్ యార్డ్ ఆవరణంలో కేకు కటింగ్ చేయడం జరిగింది అలాగే స్థానిక హాస్పిటల్లో రోగులకు పాలు. పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాలే శివ, ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి మహేష్,మురళి, గౌరవాధ్యక్షులు దొడ్డు కృష్ణ యాదవ్, సందీప్,హాఫీజ్, ప్రవీణ్ యాదవ్, తదితరులు, పాల్గొన్నారు.అభిమానులు నవీన్, లచ్చిరాం, శివ,రాకేష్,రాకేష్, శివనంద్, మహేందర్, మహేష్, రంజిత్, వేణు పాల్గొన్నారు



## సొంతగూటికి చేరిన అరూరి నరసింహ

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అరూరి నరసింహ టిఆర్ఎస్ నుండి తిరిగి సిపిఎం పార్టీలోకి రావడం జరిగింది ముందుగా పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో సిపిఎం పార్టీది కీలకపాత్ర అన్నారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీగా నిరంతరం పోరాటం నిర్వహిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ పార్టీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పంది నరేష్ గ్రామ శాఖ నాయకులు దేశ బోయిన నరసింహ, నాతి వెంకట్రామయ్య, మామిడి రాములు ఆరూరి శంబయ ,సురకంటి బుచ్చిరెడ్డి ,గడ్డం నర్సిరెడ్డి ,సురకంటి రామ్ రెడ్డి ,ఆరూరి దుర్గయ్య ,కందటి యాదిరెడ్డి, నాతి కిరణ్ ,సురకంటి పాప రెడ్డి ,గోలి సాయికిరణ్ ,ఆరూరి ఉషయ్య ,గుర్రం అరుణ్ తదితరులు పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల పట్టణంలో ని సామ లక్ష్మీ పాపి రెడ్డి ఫంక్షన్ హాల్ లో చిట్యాల ప్రాథమిక పాఠశాల1998-99 పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చోల్లేటి గోవర్ధన్ చారి సార్ మోహన్ రెడ్డిసార్,యాదయ్య సార్,గురవారెడ్డి సార్ ,కృష్ణా రెడ్డి ,నర్సింహా చారి సార్ లు. పూర్వ విద్యార్థులు జిట్టా చంద్రకాంత్ ,చోల్లేటి ఉమా శంకర్,జెర్రిపోతుల సత్యనారాయణ ,కొత్తకొండ శంకర్,బడుగు శివ, శ్రీనివాస్ రెడ్డి నరేష్ స్వప్న,సంధ్య,సీమ ,అనిత రేఖ రేణుక తదితరులు పాల్గొన్నారు



## ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి 1.50.00

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలోనీ గానుగుట్ట తండా గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి 1.50.000 రూపాయల చెక్కును అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు

వెల్దండ మండల పరిధిలోని గాను గాటు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని వంటి గుడిసె లో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గాను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత నెలలో ఒక లక్షా యాభై వేల రూపాయల విరాళాన్ని అందిస్తామని ప్రకటించరు ఆలయ నిర్వాహకుల కు శనివారం ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ అందజేసిన డెబ్బై వేల రూపాయలను నిర్వాహకులకు అందించారు త్వరగాతిగా నాణ్యతగా ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులో తీసుకురావాల్సిందిగా సూచించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు. రమేశ్ నాయక్ చంద్రశేఖర్ కొండల్ సుకాయ లక్ష్మణ్ తరుణ్ స్వామి తో పాటు తదితరులు ఉన్నారు

## భారత్ జోడో యాత్రని విజయవంతం చేయాలని పిలుపు

### తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఈనెల 29 న భారత్ జోడో యాత్రని విజయవంతం చేయాలని తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు భారీ సంఖ్యలో మహబూబ్ నగర్ కి తరలి రావాల్సిందిగా కోరుతూ తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ పిలుపునిచ్చారు



## నూతన కారులను కొన్న పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిలను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలంలోని ఉమ్మడి ఆమనగల్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మరియు రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు మహేంద్ర కంపెనీకి చెందిన నూతన తార్ కార్ కొనుగోలు చేశారు. నూతనంగా కొనుగోలు చేసిన తార్ కార్ కు హైదరాబాదులోని కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ లో పూజ చేయించారు. పూజా అనంతరం ఈ కారును జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. జడ్పిటిసి సరదాగా తార్కార్ను నడిపారు. మహేంద్ర కంపెనీకి చెందిన తార్ కార్ ను కొనుగోలు చేసిన చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిలను శాలువాలు కప్పి, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ బొప్పిడి గోపాల్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ యాదవ్, వార్డు సభ్యులు పవన్ కుమార్, మల్లేష్ యాదవ్, నాయకులు జితేందర్ రెడ్డి, బండ లింగం, శ్రీశైలం గౌడ్, సాయికుమార్,ఉన్నారు

# బాధితుల కుటుంబాలకు గుండెనిండా ధైర్యానిస్తున్న ఐక్యతా ఫౌండేషన్

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామపంచాయితీ కి చెందిన అంజమ్మ(50)గత కొన్ని రోజుల క్రితం పక్షవాతానికి గురై పరిస్థితి విషమించి మృతి చెందింది మృతురాలి కుటుంబాన్ని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్. ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచన మేరకు ఫౌండేషన్ సభ్యులు రమేశ్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అందించిన 5,000 రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుల కుటుంబాలకు గుండెనిండా ధైర్యానిస్తు వారికి అన్ని విధాలుగా సహకరిస్తున్నా ఐక్యతా పౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేంద రెడ్డి చేస్తున్న సేవలు బాధితులకుఅన్ని విధాలుగా భరోసా ఇస్తున్నాయని అన్నారు కార్యక్రమంలో గుండాల శ్రీకాంత్ రెడ్డి రామస్వామి మల్లేష్ .రామకృష్ణ ఫౌండేషన్ సభ్యులు జగన్ కొండల్ మహేష్ నాయక్ భాస్కర్ రాహుల్ నాయక్ తో పాటు తదితరులు ఉన్నారు

# ఇందిరమ్మ కాలనీ ఫేజ్-। నూతన కమిటీ ఎన్నిక: టిఆర్ఆర్ఎస్



వార్త మిర్రర్ అక్టోబర్ 23 నిజాంపేట్ సర్కిల్ : తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి బాచుపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ ఫేజ్-%×% లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోడిపుంజుల చంద్రయ్య ,ఇందిరమ్మ కాలనీ ఫేజ్-%×% అధ్యక్షుల పసుపునూరు శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి రజక సంఘం జాతీయ నాయకులు నడిమింటి శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షులు గోపి,రాష్ట్ర యూత్ అధ్యక్షులు లకడంపల్లి నర్సిములు , రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆత్కూరి సంజీవ్ రాజ్,రాష్ట్ర నాయకులు ముత్యాల నర్సింగ్ రావు ,రాష్ట్ర అధికార ప్రతినిధి కేతూరి శేఖర్ ప్రసాద్హాజరయ్యారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోడిపుంజుల చంద్రయ్య మాట్లాడుతూ బంగారు తెలంగాణ రాష్ట్రంలో రజకుల పరిస్థితిలో ఎలాంటి మార్పులు లేదని అన్నారు. ఇందిరమ్మ కాలనీ ఫేజ్-%×% నూతన కమిటీ నియామకంలో భాగంగా ఇందిరమ్మ కాలనీ కోశాధికారి చాకలి ఆంజనేయులు , గౌరవాధ్యక్షులు అడ్డల అప్పారావు, ప్రధాన కార్యదర్శి చాకలి గోరెంట్ల, సంయుక్త కార్యదర్శి చెన్నారం రాములు, ఉపాధ్యక్షులు ఎల్లంపలెం శ్రీనివాస్,సహాయ కార్యదర్శి బొండాడ అప్పారావు ,వెంకటాయ నగర్ అపార్ట్మెంట్స్ అధ్యక్షులు సైనివరపు గురుమూర్తి , 14వ వార్డు అధ్యక్షులు బోగరాజు మల్లయ్య, కార్యవర్గ సభ్యులు భోగరాజు శ్రీనివాస్ నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందజేసిన ఇందిరమ్మ కాలనీ ఫేజ్-। అధ్యక్షులు పసుపునూరు శేఖర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పుజెప్పిన బాధ్యతలను సక్రమంగా జాతి శ్రేయస్సు కోసం పాటుపడతామని ఎస్సీ రిజర్వేషన్ కోసం ఉద్యమాల్లో పాల్గొంటామని అన్నారు.మేడ్చల్ జిల్లా కమిటీ మరియు రాష్ట్ర కమిటీకి వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ కాలనీ రజక బంధుమిత్రులు ,వృత్తిదారులు, మహిళలు, రజక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల చుక్కాపూర్ గ్రామపంచాయతీ ఎడెల్లి లో ఇటీవల మరణించిన పుట్టా రాములమ్మ కి గ్రామ సర్పంచ్ దాసరి కిష్టమ్మ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి తెలియజేయడం ద్వారా వాళ్ళ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం భర్త సాయిలు కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి కిష్టమ్మ ఉపసర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ సత్యం చంద్రశేఖర్ మల్లయ్య రమేష్ గ్రామ పెద్దలు వెంకటయ్య శేఖర్ రెడ్డి పర్వతాలు లింగయ్య రాఘవేందర్ రెడ్డి మల్లయ్య గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

### తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఖానపురం గ్రామంలో రుకుణమ్మ (65)అనారోగ్యంతో బాధపడుతు నిన్న చనిపోయారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతు వారి కుటుంబ సభ్యులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో 3000/రూపాయలు నగదు ను అంద జేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ దుర్గయ్య, మండలసగర సంఘం అధ్యక్షులు పడకంటి దుర్గయ్య సాగర్, కోశాధికారి వావిలాల సురేష్ సాగర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ లెక్చరర్ అవార్డు గ్రహీత సదానందం గౌడును సన్మానించిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో గత 23 ఏండ్లుగా ఇంటర్ ,డిగ్రీ కళాశాలలో హిస్టరీ లెక్చరర్ గా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్న సామాజిక విద్యావేత్త,పర్యావరణ పరిరక్షకులు అయిల్ సదానందం గౌడు కి ఉత్తమ లెక్చరర్ అవార్డు వచ్చిన సందర్భంగా తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్( టి ఎస్ ఎస్ ఓ) ఆధ్వర్యంలో సన్మానించారు కల్వకుర్తి పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేంధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్య బోధిస్తున్న సదానందం గౌడు తన మాటలు పాటలు కవిత్వంతో కళాశాల విద్యారంగంలో అంకిత భావంతో పని చేస్తు నీతి నిజాయితీ గా ఉంటు వేలాది మంది విద్యార్థులకు విద్య బుద్దులు నేర్పి జిల్లా రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు తెప్పించి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దారని వారి శిష్యులు విద్యా రంగంలో న్యాయవాద వృత్తిలో పోలీసు ఆర్మీ ఉద్యోగాల్లో ,జర్నలిజం, రాజకీయాల్లో స్థిరపడ్డారన్నారనీ అందుకు కారణం సదానందం గౌడు సారే అని లక్ష్మీ నివాస్ పేర్కొన్నారు అనంతరం ఇంటింటికి వన జ్యోతి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వేణుసార్ , శ్రీనివాస్,పరషురాం,భీమేష్, బాల్,లక్ష్మయ్య ,బాలయ్య సంతోష్ పాల్గొన్నారు

## సగర ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్



యాదాద్రి వార్త. మిర్రర్ : సంస్థాన్ నారాయణపూర్ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో నారాయణపూర్ సర్పంచ్ సికిల మెట్ల శ్రీహరి ఆధ్వర్యంలో సగర ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామాన్ని బాగు చేసుకోవాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూస్తామని సగరులకు ఏ సమస్య ఉన్నా పరిష్కారం చేస్తానని అన్నారు గ్రామంలో అభివృద్ధి ఇంకా జరగాల్సి ఉందని అవన్నీ ముందుండి అభివృద్ధి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి చైర్మన్ జంగారెడ్డి తెలంగాణ బిక్షం సగర సంగం నాయకులు పాల్గొన్నారు

# సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు, అరెస్టు

### వాట్సాప్ గ్రూపులలో అసత్యపు ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు.. చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్



రేగొండ : వార్త మిర్రర్ : సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ పులి వెంకట్ గౌడ్ మాట్లాడాతు. వాట్సాప్ గ్రూపులో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై అసత్యపు ప్రచారంతో ఓ వీడియో వైరల్ అవుతుండడంతో మేధావి అనే పేరుతో ఉన్న గ్రూప్ అడ్మిన్, రేగొండ టిఆర్ఎస్ నాయకుడు పట్టెం శంకర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై విచారణ చేయగా మొగుళ్ళపల్లి మండలం మోట్లపల్లి గ్రామానికి చెందిన వంగ మహేష్ సొంతగా వీడియో తయారుచేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడని అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు కానీ అసత్యపు ప్రచారాలు గాని చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యక్తిగత విమర్శలు రాజకీయ నాయకులపై, పార్టీలపై విద్వేషాలు కలగజేసే పోస్టులను పెట్టొద్దని తెలిపారు. వ్యక్తిగత పరువు ప్రతిష్టలు పోయే విధంగా వీడియోలు తయారు చేసి పెట్టడం గాని, ఫోటోలు పెట్టడం కానీ చేస్తే చర్యలు తప్పవని అన్నారు. పోస్టులు పెట్టిన వారిపై నే కాకుండా షేర్ చేసిన వారి పైన కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. సోషల్ మీడియా గ్రూపులపై పోలీస్ నజర్ ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సై మహేందర్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్మ బాంధవులంతా టిఆర్ఎస్ అండగా నిలవాలి

## తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘం అధ్యక్షులు శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం లోని కమ్మ సోదర సోదరీమణులు అందరూ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘం అధ్యక్షులు శేరిలింగంపల్లి శాసనసభ్యుడు అరికెపూడి గాంధీ అన్నారు ఆదివారం మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో జరిగిన కమ్మ సోదర సోదరీమణుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కమ్మల ఆత్మగౌరవ భవనానికి 5 ఎకరాల స్థలం కేటాయించారు అని అట్టి స్థలంలో 170 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్ట నున్నామన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు 90 శాతానికి పైగా ప్రజలకు అందుతున్నాయని అన్నారు ఉచిత విద్యుత్తు రైతు బంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు మునుగోడు నియోజకవర్గంలో అకారణ ఉప ఎన్నికకు బిజెపి పార్టీ కుట్ర చేసిందని ఆరోపించారు 18 వేల కోట్లకు అమ్ముడు పోయిన రాజగోపాల్ రెడ్డి ఎన్నికల్లో గెలిచి ఏ విధంగా అభివృద్ధి చేస్తాడో చెప్పాలని ప్రశ్నించారు ధన అహంకారంతో ఎన్నికల్లో గెలవాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు మునుగోడు ఓటర్లు అధికార పార్టీ సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలబడి బిజెపికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు అనంతరం కల్వకుంట్ల కొంపల్లి గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే ఆ రి కె పూడి గాంధీ కొంపల్లి ఇంచార్జ్ ఖమ్మం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ లు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం దిల్సుక్నగర్



ఇన్చార్జి విజయ్ కుమార్ వనస్థలిపురం ఇన్చార్జి వడ్లమూడి కాంతారావు కొంపల్లి కమ్మగూడెం ఇన్చార్జి వడ్లమూడి జోసెఫ్ సిపిఎం సీనియర్ నాయకులు వడ్లమూడి హనుమయ్య దోకూరి వేణుగోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ వీరమల్ల నరసింహ గౌడ్ శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపర్తి సురేందర్ బోయపర్తి సైదులు బోయపర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మునుగోడు ముచ్చట్లు



### బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించి, టీఆర్ఎస్ పార్టీకి బుద్ది చెప్పాలని మాజీ ఎమ్మెల్యే, చౌటుప్పల్ మండల ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 23 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మాజీ ఎమ్మెల్యే, చౌటుప్పల్ మండల ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్ బీజేపీ అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తో కలిసి చిన్నకొండూర్, మసీద్ గూడెం, సెరెళ్ళ, పెద్ద కొండూరు, మందెల్ల గూడెం గ్రామాలలో జరిగిన రోడ్ షో లలో పాల్గొని, బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించి, టీఆర్ఎస్ పార్టీకి బుద్ది చెప్పాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. రోడ్ షో లకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై, బీజేపీ అభ్యర్థి కి మద్దతును తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు .



### ప్రజల కోసం ప్రశించే గొంతుకను అసెంబ్లీకి పంపండి: మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

మర్రిగూడ అక్టోబర్ 23 వార్త మిర్రర్ :మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ని గెలిపించి ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ మునుగోడు ఓటర్లను కోరారు. ఆదివారం నాడు మర్రిగూడ మండలంలోని ఆషాపురి కాలనీ, రాజపేట తండా,పద్మశాలి కాలనీ,మాదరమ్మ కాలనిలలో ఇంటింటికి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించి మహిళలకు బొట్టు పెట్టి గాజులు ఇచ్చే కార్యక్రమం మహిళలతో కలిసి నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీసీసీ నాయకులు సిరాజ్ ఖాన్, యువజన కాంగ్రెస్ మర్రిగూడ మండల కో ఆర్డీ నేటర్ కొర్ర రాంసింగ్ నాయక్,వట్టిపల్లి మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి,నర్సిరెడ్డియాదయ్య, మల్లేష్,శేఖర్,రాజు,క్రాంతి,సుధీర్, శివ,సాయి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### మునుగోడులో ఎగిరేది కాంగ్రెస్ జెండా

#### మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

నాంపల్లి అక్టోబర్ 23 వార్త మిర్రర్ :కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని, కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను అభివృద్ధిని చూసి మునుగోడు ప్రజలు పాల్వాయి స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపుకై ఆదివారం నాడు ముష్టి పల్లి,దేవత్ పల్లి,సుంకిశాల గ్రామలలో రోడ్ షోలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జానా రెడ్డి దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ,డిసిసిప్రెసిడెంట్ శంకర్ నాయక్, పీసీసీ సభ్యులు డా?వేణుధర్ రెడ్డి , సీనియర్ రాష్ట్ర నాయకులు సిరాజ్ ఖాన్, కొండ మల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ ,య్యుత్ కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ రాజా రమేష్ యాదవ్,య్యుత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్,నాంపల్లి మండల కోఆర్డినేటర్ జరుపుల లక్ష్మి(సర్పంచ్) పాల్గొన్నారు.



### బీజేపీకి ఓటు మునుగోడుకు చేటు: కప్పాటి పాండురంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 23 : మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో బాగంగా నాంపల్లి మండలం సల్లోని కుంట,జమ్మిగడ్డ పసునూరు గ్రామంలో ఓటర్ల తో ముచ్చటించి,కే.సి.ఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించి టి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, జడ్పిటిసి సభ్యుడు మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యక్షుడు గంగాపురం లక్ష్మీ నరసింహరెడ్డి, నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి అందుగుల సత్యనారాయణ జిల్లా పుడ్ అడ్వైజరీ కమిటీ సభ్యురాలు వలిగొండ పద్మమ్మ తో కలసి సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీకి సీటు ముఖ్యమయితే కేసీఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే లక్ష్యం అని కేసీఆర్, నేతృత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే మునుగోడు ప్రగతి సాద్యం అని తెలంగాణ అభివృద్ధి, సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం అయితే తెలంగాణను ముంచడం తెలంగాణ ప్రజలను వంచించడం బీజేపీ లక్ష్యం అని రాజగోపాల్ రెడ్డి కి వేసే ప్రతి ఓటు మునుగోడుకు చేటు అని అన్నారు. ప్రచారంలో కొలాన్ విఘ్నేశ్వర్ రెడ్డి, తాళ్ళ కార్తీక్ బొక్క దీక్షిత్ రెడ్డి, లింగం అంజనేయులు,బుస్సు హరికిషన్ రెడ్డి,మామిడి సుదర్శన్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## దళితవాడలో ఇంటింటి ప్రచారం

### మునుగోడు గడ్డమీద గులాబీ జెండా ఎగరడం ఖాయం

మునుగోడు. వార్త మిర్రర్: మునుగోడు మండల కేంద్రంలో టిఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రివర్యులు శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి దళిత వాడలోని చిలుముల బిక్షం లక్ష్మమ్మ మోకాలు నొప్పులతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటిలో కెళ్ళి వెంటనే నిమ్స్ హాస్పిటల్లో వైద్యం చేయించుకొనుటకు సహాయం సొంత ఇంటి స్థలంలో డబల్ బెడ్ రూమ్ ఇంటి పథకం ప్రభుత్వం ద్వారా తన వంతు సహాయ సహకారాలు అందించి ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చినారు ఈ ప్రచార కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ డైరెక్టర్ సూర్యాపేట ఊట్కూరి సైదులు మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ జడ్పీటీసీ స్వరూప రాణి రవి మండల పార్టీ అధ్యక్షులుబండ పురుషోత్తం రెడ్డి జిల్లా నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మునుగోడు ఉపఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు తథ్యం: బీజేపీ

మర్రిగూడ అక్టోబర్ 23 వార్త మిర్రర్ : మునుగోడు ఉపఎన్నికల్లో భాగంగా మర్రిగూడ మండల కేంద్రం లోని 234 బూతులో బీజేపీ సీనియర్ నాయకులు పోనుగోటి దామెరీదర్ రావు ఉమ్మడి నల్లగొండ జిల్లా యువమెరీర్చ మాజి జిల్లా అద్యక్షులు కంచర్ల కిరణ్ కుమార్, దేవరకొండ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి జెల్దా భాస్కర్ స్థానిక బీజేపీ నేతలతో కలిసి గడప గడపకు తిరుగుతూ బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ప్రచారంలో బీజేపీ కి ప్రజలనుండి అపూర్వ స్పందన వస్తుందని మునుగోడులో బీజేపీ గెలవడం ఖాయమని అన్నారు ఈ ప్రచారంలో బూత్ కమిటీ సభ్యులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్వర్ రెడ్డి,మరియు ఎన్నికల ఇంఛార్జి నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి, భూపాల్ రెడ్డి గార్లలిఆధ్వర్యంలో టిఆర్ఎస్‌లో చేరిక

### తెరాసలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వార్త మిర్రర్ ప్రతినిధి:- మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోడం రాములు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నంబీరయ్య,వార్డ్ మెంబర్ గంజి సురేష్ అంబాలు,పార్టీ సీనియర్ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు వారి అనుచరులు మరియు మహిళలు 100 మందికి పైన కాంగ్రెస్ నాయకులు మంత్రి జగదీశ్వర్ రెడ్డి,మరియు ఎన్నికల ఇంఛార్జి ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గార్ల సమక్షంలో తెరాస తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు,గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సబ్బండ వర్గాలు టిఆర్ఎస్ కే అండగా

### సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం లోని సబ్బండ వర్గాల ప్రజలు మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్కు అండగా ఉన్నారని చీకటిమామిడి ఇన్చార్జి సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు అన్నారు ఆదివారం మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో ఉప ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఓటర్లను కలుస్తూ సమస్యలను తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏరు కొండ శ్రీనివాస్ అనంత లింగస్వామి గ్రామ శాఖ అధ్యక్షుడు జీడిమెట్ల ధర్మయ్య జీడిమెట్ల స్వామి సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి

### ప్రతి గడపకు అందుతున్న సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

మునుగోడు.వార్త మిర్రర్ : గడప గడపకు టిఆర్ఎస్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా స్థానిక ముఖ్య నాయకులతో, మిత్రపక్ష నాయకులతో కలిసి ప్రతి గడపకు వెళ్లి ప్రచార నిర్వహించి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు గ్రామంలోని వృద్ధులను, మహిళలను, యువ నాయకులను, పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకొని ఓట్లను అభ్యర్థించారు గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటు వేసి టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు... బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఏ ఒక్క పథకమైన అమలవుతుందో బిజెపి నాయకులను ప్రశ్నించాలని కోరారు. ఓటమి పాలవుతున్న భయంతో




గ్రామాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులను నిలదీయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మిత్రపక్ష నాయకులు, ఇన్చార్జులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ చేరికలు

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు మండలంలో టిఆర్ఎస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది ఆదివారం మునుగోడు ఎస్ఎంసి ఛైర్మెన్ పందుల లింగస్వామి తో పాటు మండల కేంద్రానికి వివిధ పార్టీల నాయకులు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, టీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి జగదీశ్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ లో చేరారు మంత్రి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో పందుల పెద్ద గిరి ,గిరి శివ తదితరులు ఉన్నారు ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ ఈద నిర్మల శరత్ బాబు,మునుగోడు టీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రావిరాల కుమార స్వామి, వార్డు సభ్యుడు పందుల నరసింహ దుబ్బ రవి తదితరులు పాల్గొన్నారు






# సీఎం కేసీఆర్ తో భేటీ అయిన బీజేపీ నేత, మాజీ ఎంపీ, ప్రముఖ పద్మశాలి నాయకుడు రాపోలు ఆనంద భాస్కర్



యాదాద్రి వార్త మిర్రర్ : బీజేపీ నేత, పద్మశాలి సంఘ నాయకుడు, సీనియర్ జర్నలిస్టు, మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ ఆదివారం ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేనేతపై జీఎస్టీ వేయడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ చేనేత రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేత కుటుంబం నుంచి వచ్చిన తాను బీజేపీ చేస్తున్న ఈ నిర్వాకాన్ని చూస్తూ భరించలేనని, తాను బీజేపీకి రాజీనామా చేసి టీ(బీ).ఆర్.ఎస్ లో చేరుతానని సీఎం కేసీఆర్ తో చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని ఆనంద భాస్కర్ కొనియాడారు. భారత రాష్ట్ర సమితి ద్వారా జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు.

# అమ్ముడుపోయింది రాజగోపాల్‌రెడ్డి..కమ్యూనిస్టులు కాదు

**బిజెపి బలానికి నిన్ను వాడుకుంటున్నారు..**

**రాజీనామా చేసావ్ కాంగ్రెస్ నుండే పోటీ చేయకపోయావా.**

**ఒకవేల ఓడిపోతే బీజేపీలోనే కొనసాగుతావా...?**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మతతత్వ పార్టీకి అమ్ముడుపోయింది రాజగోపాల్ రెడ్డి.. కమ్యూనిస్టులు కాదని . మునుగోడులో బిజెపి బలానికి నిన్ను బలి చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శివాలయం నుండి బైక్ ర్యాలీ నిర్వహించి వీధుల గుండా తిరిగి సిపిఐ నినాదాలతో కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హుజురాబాద్ దుబ్బాక లో గెలిచినట్లుగా బిజెపి మునుగోడులో గెలుస్తుందని భ్రమలో ఉన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని రాజగోపాల్ రెడ్డి నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే కమ్యూనిస్టులను మోసం చేసి మతతత్వ పార్టీలోకి దూరాడన్నారు.మునుగోడు అభివృద్ధి కాలేదని బిజెపిలోకి పోతే అభివృద్ధి జరుగుతుంద అని ప్రశ్నించారు,దేశాన్ని అమ్మడానికి నరేంద్ర మోడీ చూస్తుండు అన్నారు రాజ్యాంగం నైతిక పరంగా ప్రశ్నించే వాడిని మోడీ ప్రభుత్వం జైల్లో పెట్టాలని చూస్తుంది,రైతులను, వ్యాపారస్తులను, వాణిజ్జ పెట్టుబడి దారి వ్యవస్థను ఆగం చేస్తుందని పేర్కొన్నారు. కమ్యూనిస్టులను బిజెపి ప్రభుత్వం వ్యతిరేకిస్తుంది ఎందుకంటే వారిని ఎదుర్కొనే శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. పోరాటాల గడ్డ నల్లగొండ ఈ గడ్డలోనే కమ్యూనిస్టు పెద్దలు సాయుధ రైతాంగ పోరాటం చేసి వీరమరణం పొందారన్నారు. అలాంటి కమ్యూనిస్టు సిద్ధాంతాలు గల మునుగోడులో బీజేపీ ని గెలవకుండా కమ్యూనిస్టులు మాత్రమే పోరాటం చేస్తారని అన్నారు.వ్యక్తుల మధ్య పోటీ కాదు బిజెపిని కొల్లగొట్టే యుద్ధం మునుగోడులో రేపు బిజెపి గెలవకుంటే రాజగోపాల్ రెడ్డి పార్టీలో కొనసాగుతాడా అని ప్రశ్నించారు.మతాల మధ్య చిచ్చులు పెట్టి రాజకీయం చేయబోతోంది. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే విద్యా వ్యవస్థను కాషాయం చేయాలని చూస్తుంది అలాంటి బిజెపిని ఓడించాలని కోరారు. ముందస్తు ఎన్నికలను తీసుకొచ్చింది బీజేపీ అలాంటి బీజేపీ మునుగోడుకు కాదు తెలంగాణకే పెను ప్రమాదం అన్నారు.చర్లగూడెం డిండి పోడు భూముల సమస్యలను గతంలో వివరించగా పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో టిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం జరిగిందని అన్నారు,ప్రజల సమస్యలను తీర్చడానికి ఎర్రజెండా మాత్రమే నిలబడుతుంది అమ్ముడుపోయే జెండా కాదని అన్నారు.ఇంటింటికి తిరిగి ఓటర్లను ఓటును అభ్యర్థించారు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో మునుగోడు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకటరెడ్డి,ఉజ్జిని యాదగిరిరావు, యాదాద్రి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు గౌడ్,నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లకంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య,మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కురిమిద్ద శ్రీనివాస్,కలకొండ సంజీవ మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,జనగాం సర్పంచ్ కురుమిద్దె కలమ్మ నాగరాజు, గ్రామ శాఖ కార్యదర్శి చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు టిఆర్ఎస్ బుద్ధిచెప్పాలి

**ధర్మ యుద్ధంలో ధర్మం వైపే మునుగోడు ప్రజలు**

**మునుగోడులో ప్రజాస్వామ్యం కూని: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నిక ఎన్నిక ధర్మానికి ,అధర్మానికి జరుగుతున్న యుద్ధమని యుద్ధంలో ధర్మ వైపే మునుగోడు ప్రజలు నిలబడాలని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు ఆదివారం మండల పరిధిలోని ఉకోండి సింగారం తదితర గ్రామాలలో ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కల్వకుంట్ల కుటుంబం మీద మునుగోడు ప్రజలకు విరక్తి పుట్టిందన్నారు మునుగోడు ప్రజలు అంటే ,డబ్బులకు,మందు సీసాలు అమ్ముడుపోతారు అని రాష్ట్ర ప్రభుత్వం చులకనగా భావిస్తుందన్నారు సంతలో పశువులను గొర్రెలను కొనట్టు గా కెసిఆర్ నాయకులను కొంటున్నారు అని విమర్శించారు తెలంగాన రాజ్యానికి నిజాం నని,కల్వకుంట్ల కుటుంభానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు భానీసలుగా వుండాలని కెసిఆర్ కోరుకుంటున్నాడని వాళ్ళ ఆటలు ఇక తెలంగాణలో సాగవు అన్నారు. తెలంగాణ కి కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. అని అందుకే బి ఆర్ఎస్ పార్టీ స్థాపించారని అన్నారు తెలంగాణలో తమ పార్టీ పని అయిపోయిందని సంకేతాలు రావడంతో కేంద్రం వైపు అడుగులు వేస్తున్నారని దుయ్యబట్టారు మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి జిల్లా ఇన్చార్జి ఆర్ ప్రదీప్ కుమార్ బిజెపి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ గోలి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఉప ఎన్నికల ఓటర్ స్లిప్పుల పంపిణీ పరిశీలన

**ప్రతి బిఎల్ఓ ఓటర్ స్లిపులు తొందరగా పంచాలి**

**ఓటర్ స్లీప్ గుర్తింపు కార్డు గా వాడరాదు.**

**జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు**






మునుగోడు.వార్త మిర్రర్ : ఖమునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ఓటర్లకు పంపిణీ చేయడానికి ఎన్నికల కమిషన్ నుంచి ముద్రితమై వచ్చిన పోలింగ్ ఓటర్ స్లిప్పులను యుద్ధ ప్రాతిపదికన పంపిణీ చేస్తున్నారు. ఆదివారం నాడు మండలంలోని కొరటికల్ గ్రామాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు సందర్శించి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసే విధానాన్ని పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి వినయ్ కృష్ణారెడ్డి ఎప్పటికప్పుడు టెలికాన్ఫరెన్స్ ల ద్వారా పర్యవేక్షిస్తూ, ప్రతి బిఎల్ఓ తొందరగా ఓటర్ స్లిప్ లను పంపిణీ చేయడానికి సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఓటర్ స్లిప్పుల పంపిణీ ని దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటివరకు రెండు రోజులలోనే 72 వేల ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి అయిందని, పోలింగ్కు ఐదు రోజుల ముందుగా పంపిణీ పూర్తి చేయుటకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలియజేశారు. ఓటర్ స్లిప్పులు కేవలం పోలింగ్ స్టేషన్ ఎక్కడుందో పోలింగ్ రోజున ఓటర్ జాబితాలో తమ క్రమసంఖ్య ఎక్కడుందో తెలియజేయుటకు మాత్రమే ఉపయోగపడుతుందని వివరించారు దీనిని గుర్తింపు కార్డుగా వాడరాదని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలియజేశారు. పోలింగ్ రోజున ఓటర్ స్లిప్ తో పాటు ఓటర్లు తప్పకుండా తమ గుర్తింపు కార్డు దేనినైనా జతగా తీసుకెళ్లాల్సి ఉంటుందని, ఆధార్ కార్డ్, ఉపాధి హామీ జాబ్ కార్డ్ , డ్రైవింగ్ లైసెన్స్ , పాన్ కార్డ్ , వంటి భారత ఎన్నికల సంఘం ఆమోదించిన పద కొండు ఐడెంటి కార్డులలో దేనినైనా తీసుకుపోవాల్సి ఉంటుందని ఆయన తెలియజేశారు.



## సంస్థన్‌నారాయణపురం గ్రామ శివారులో పోలీసుల తనిఖీలు

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 23 మునుగోడు నియోజకవర్గంలోని సంస్థాన్ నారాయణపురం గ్రామ శివారులో ఉన్న ప్రాచీన శివాలయం దగ్గర పోలీస్ క్యాంప్ ఏర్పాటు చేశారు చౌటుప్పల్ నుండి వచ్చేవెహికల్స్ ని ఆపీ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చౌటుప్పల్ నుండి వచ్చే ప్రతి ఒక్క వెహికల్ చెక్ చేయాలని పై ఆఫీసర్ నుండి మాకు ఆదేశాలు వచ్చాయి అని చెప్పారు



## మునుగోడులో కూసుకుంట్ల గెలుపు ఖాయం

**టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం**

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు. మందుల సత్యం మాట్లాడుతూ. కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అందుతున్నాయని ఆయన తెలియజేసారు అదే విధంగా మునుగోడు ప్రజలు రాజగోపాల్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తారని ఆయన తెలియజేస్తూ కూసుకుంట్ల విజయమే మా ద్యేయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టి ఆర్ఎస్ వి యువజన నాయకులు బొల్ల శ్రీనివాస్.ఐతగొని రవి.బొడ్డుపల్లి రమేష్.పెంబళ్ల శ్రీకాంత్.టిఆర్ఎస్ .సినీయర్ నాయకులు మందుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



## టిఆర్ఎస్ జండా పేదలకు అండ
## కూసుకుంట్ల గెలుపు పేదలకు మలుపు

మునుగోడు.వార్త మిర్రర్ : కొరటికల్ జోరుగా ప్రచారం ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు ఎంపిటిసి మిరియాల లక్ష్మమ్మ బీరయ్య టిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి దండు యాదయ్య ఉపసర్పంచి ఎల్లంకి యాదగిరి గౌడ్ దండు మహేష్ రూమ్ దండు మహేష్ దండు మహేష్ దండు మహేష్ంకరయ్య దండు వెంకటరమణ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గుడిపాటి వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి, టిఆర్ఎస్, పార్టీ లపై
## మండిపడ్డ కేతావత్ బీల్యా నాయక్, ప్రకాష్ రెడ్డి

మర్రిగూడ అక్టోబర్ 23 వార్త మిర్రర్ :: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని కేంద్రంలో బిజెపి రాష్ట్రం లో టిఆర్ఎస్ ప్రభుత్వ లవల్ల ప్రజలకు ఏవిధమైన సౌకర్యాలు కల్పించలేదని, కనిస మౌలిక వసతులు కూడా కల్పిం చలేదని కేతావత్ బిల్లు నాయక్ మండిపడ్డారు. ఆదివారం నాడు మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామం ముఖ్యమంత్రి ఇంచార్జ్ గ్రామం అని ఇక్కడ కాంగ్రెస్ పార్టీ వైపె ప్రజలు ఉన్నారని తేలియజేశారు. ప్రతి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ పాల్వాయి స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈకార్యక్రమంలో దెవదాస్, అంజయ్య, మెతిరాం, జైపాల్ నాయక్, రాజిని కాంత్,గంట సాయి,వెంకటెష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు



## నేను చేస్తా జొన్న రొట్టె..మాకేయండి మీ ఓటే..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : ఉప ఎన్నికల నేపథ్యంలో మండలంలో నీ గిరిజన తండాలలో మంత్రి సత్యవతి రాథోడ్ ప్రచారంలో తిరుగుతూ నేను ఒక గిరిజన బిడ్డని మీ బిడ్డగా అంటూ జొన్నే రొట్టెలు చేసుకుంటూ కారు గుర్తుకు ఓటు వేసి టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని గిరిజనులను కోరారు.

# సామాజిక సేవకులకు అభినందనీయం

వార్త మిర్రర్, కోరుట్ల 23 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కింగ్స్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం కుల మతాలకు అతీతంగా మానవసేవే మాధవసేవ అని భావించిన యువజన సంఘాల నాయకులకు, సమాజ సేవకులకు కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వాహకులు ఖాన్ బ్రదర్స్ బెస్ట్ సోషల్ వర్కర్స్ అవార్డు 2022, ప్రశంస పత్రాలు శాలువాలు కప్పి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్, కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిర్రాస్ సతీష్ కుమార్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చిన కోరుట్ల కమిషనర్, కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వారు మాట్లాడుతూ హిందూ, ముస్లిం, సిక్, ఈసాయి కులం మతం భేదభావం లేక మానవతా దృక్పథంతో పేద ప్రజలకు చేస్తున్న సేవ కార్యక్రమాలు మరువలేనివని అన్నారు. బ్లడ్ డొనేషన్తో కోరుట్ల యువత ఎంతో మందికి ప్రాణాలను నిలిపి ఆపద్బాంధవుల నిలిచారని చెప్పారు. యువత సామాజిక సేవలో ముందుండి పేదలకు ఆదుకునే దిశలో కొనసాగాలని కోరారు. రక్తదానమే కాకుండా పేద ఆడపిల్లల పెండ్లిలు, కరోనా సమయంలో అంతిమ సంస్కారాలు, రోగులకు సేవలు, అన్నదానాలు చేస్తూ, ముఖ్యంగా చెప్పాలంటే ఆపత్కాలంలో ఒక సామాజిక వర్గానికి చెందినవారు సమాజ సేవలో కులమతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో ఆ యువత సేవ చేసిందని ప్రముఖ సీనియర్ పాత్రికేయులు చెప్పారు. ఆ సామాజిక వర్గానికి వారు అభినందించారు. కోరుట్ల యువత రాష్ట్రస్థాయిలోనే మంచి పేరు సంపాదించిందని అన్నారు. అదే విధంగా ఖాన్స్ బ్రదర్స్ మాట్లాడుతూ సామాజిక సేవలు ముందు ఉండే వారిని గుర్తించి సత్కరించుకోవడం ద్వారా వారిని మరింత ప్రోత్సహించేందుకు తమ కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈరోజు సన్మానించడం జరిగిందని ఖాన్స్ బ్రదర్స్ అమేర్ ఖాన్, షా ఖాన్ తెలిపారు. అనంతరం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్, కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిర్రా సతీష్ కుమార్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లకు శాలువాలు కప్పి అవార్డులతో కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వాహకులు ఆమెర్ ఖాన్, షహన్ సన్మానించారు. అదేవిధంగా సామాజిక సేవలో అందించిన ఇందాదుల్ ముస్లిమీన్ కోరుట్ల, బెండపల్లి యూత్ కోరుట్ల, ఎన్ ఎన్ వెల్ఫేర్ సొసైటీ కోరుట్ల, కోరుట్ల ఇందాదుల్ గరీబోక దాత, టీం ఎస్ఎంఎస్ మెట్పల్లి, కురుమ తిరుపతి బ్లడ్ డోనర్, అక్సా యూత్ వెల్ఫేర్ సొసైటీ కోరుట్ల, ఈద్గా మస్జిద్ వెల్ఫేర్ సొసైటీ కోరుట్ల, తో పాటు మొహమ్మద్ రియాజ్ జగిత్యాల్, ఆమీర్ ఖాన్, షా ఖాన్, ఉదయ్ కుమార్, అబూబకర్ సిద్దిక్, ఎం ఏ రషీద్, ఎస్ ఎఫ్ ఐ సుజాయిద్ అలీ, ఎం ఎం డయాగ్నటిక్ సెంటర్ మసిఉద్దీన్–మొబిన్, ఇమ్రాన్, అతిక్, నాగరాజు, రియాజ్ భాయ్, ఇస్తే కార్ జుబేర్, అబ్దుల్ రెహమాన్, వినయ్, శానవాస్, ఇమ్రాన్లకు అవార్డులతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



## గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్‌గౌడ్

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 23 : ఈరోజు మన్నెగూడ లోని బి. ఎం ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మరియు పలువురు ప్రముఖులతో కలిసి ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు గౌడ సంఘాల నాయకులు, గౌడ కులస్తులు,స్థానిక తెరాస నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 23 : మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో నాలుగు రోజుల క్రితం రేగుంట మాజీ ఎంపీటీసీ సదానంద చారి తల్లి. మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు . వారి వెంట టీపీసీసీ డెలిగెట్ మెబంర్ ఎల్లాల జలపతి రెడ్డి. గ్రామ ఎంపిటిసి బద్దం శ్రీనివాస్ రెడ్డి.మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి.జెలేదర్ రెడ్డి. కృష్ణ రెడ్డి. మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోతు శేఖర్. కృష్ణ రెడ్డి. నల్లా రాజేష%శీ%. తదితరులు ఉన్నారు..

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు



మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 13 బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులలో అధిక శాతం హైదరాబాదులో ఉన్న బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందిన బాల, బాలికలు ప్రతిభను కనబరిచారు. బాలికల విభాగంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన చదరం హాసిని పది సంవత్సరాలు తండ్రి సిహెచ్, సురేష్ హెూలీ చైల్డ్ స్కూల్లో ఆరో తరగతి విద్యార్థి రాష్ట్ర స్థాయి అండర్10,11 జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలలో సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచారు. ఆలిండియా రాకింగ్ లో నాలుగో స్థానం లో ఉంది. ఈ బ్యాడ్మింటన్ పోటీలలో సింగిల్స్ లో ద్వితీయ స్థానం, డబుల్స్లో ద్వితీయ స్థానం పొందారు. మరింత శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడమే తన ధ్యేయం అని అన్నారు. బాలుర విభాగంలో సూర్యాపేట జిల్లాకు చెందిన బి నిశాంత్ తండ్రి నాగేష్ ఎలక్ట్రిషన్ పనులు చేస్తూ వచ్చే సంపాదనతో తన బాబుకు హైదరాబాదులో షాలిని సురేష్ బ్యాడ్మింటన్ అకాడమీ లో శిక్షణ వినిపిస్తున్నట్టుగా తెలిపారు. ఈ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లో ప్రథమ బహుమతి సాధించడంతోపాటు జాతీయస్థాయి అండర్ 13 నేషనల్ ర్యాంకింగ్లో ఐదవ స్థానంలో ఉన్నట్టు తెలిపారు.



## పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం

### ముఖ్యఅతిథిగా డిఎస్పి నాగేశ్వరరావు

దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్ ::ఖదేవరకొండ డివిజన్ పోలీస్ శాఖ, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ నాగేశ్వరావు,అధ్యక్షుడు ఎన్విటి,పోలీస్ శాఖ సిబ్బంది ,స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమరవీరుల దినోత్సవం సందర్భంగా, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎంతోమంది పోలీసుల, వారి సేవలు చిరస్మరణీయమని, కోవిడ్ టైంలో వారు చేసిన సేవలు మరువలేనివని, ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని అలాంటి వారిని స్మరించుకొని ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్ రాములు నాయక్, సీఐ శ్రీనివాస్, ఎన్విటి ,సీఐ పరశురాం, ఎస్సై లు, బాలకృష్ణ, యాదయ్య, రాజు ,నారాయణరెడ్డి ,సతీష్, నందులాల్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు అమర్ ,ఉమా మహేష్ ,తాళ్ల సురేష్, తాళ్ల శ్రీధర్ గౌడ్, బాబా, జయరాం ,సలీం ,నరేష్, సందీప్, గోపాల్, రాము, సాయి, సన్నీ, చారి, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు, చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు, పోలీస్ శాఖ సిబ్బంది మెడికల్ సిబ్బంది క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు....

## కోరుట్ల పట్టణంలోని రక్తదానం వివిధ సామాజిక సేవకులకు 2022 సంవత్సరపు అవార్డులు

వార్త మిర్రర్, కోరుట్ల 23 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని హజిపుర కింగ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం కుల మతాలకు అతీతంగా మానవసేవే మాధవసేవ అని భావించిన యువజన సంఘాల నాయకులకు,సమాజ సేవకులకు కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వాహకులు ఖాన్ బ్రదర్స్ బెస్ట్ సోషల్ వర్కర్స్ అవార్డు 2022,ప్రశంస పత్రాలు శాలువాలు కప్పి అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్, కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిర్రాస్ సతీష్ కుమార్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చిన కోరుట్ల కమిషనర్,కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వారు మాట్లాడుతూ హిందూ,ముస్లిం ,సిక్ , ఈసాయి కులం మతం భేదభావం లేక మానవతా దృక్పథంతో పేద ప్రజలకు చేస్తున్న సేవ కార్యక్రమాలు మరువలేనివని అన్నారు. బ్లడ్ డొనేషన్తో కోరుట్ల యువత ఎంతో మందికి ప్రాణాలను నిలిపి ఆపద్బాంధవుల నిలిచారని చెప్పారు.యువత సామాజిక సేవలో ముందుండి పేదలకు ఆదుకునే దిశలో కొనసాగాలని కోరారు.రక్తదానమే కాకుండా పేద ఆడపిల్లల పెండ్లిలు,కరోనా సమయంలో అంతిమ సంస్కారాలు,రోగులకు సేవలు, అన్నదానాలు చేస్తూ,కోరుట్ల యువత రాష్ట్రస్థాయిలోనే మంచి పేరు సంపాదించిందని అన్నారు.అదే విధంగా ఖాన్స్ బ్రదర్స్ మాట్లాడుతూ సామాజిక సేవలు ముందు ఉండే వారిని గుర్తించి సత్కరించుకోవడం ద్వారా వారిని మరింత ప్రోత్సహించేందుకు తమ కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈరోజు సన్మానించడం జరిగిందని ఖాన్స్ బ్రదర్స్ అమేర్ ఖాన్,షా ఖాన్ తెలిపారు.అనంతరం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్, కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిర్రా సతీష్ కుమార్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లకు శాలువాలు కప్పి అవార్డులతో కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వాహకులు



ఆమెర్ ఖాన్,ష ఖాన్ సన్మానించారు.అదేవిధంగా సామాజిక సేవలో అందించిన imdadul ముస్లిమీన్ కోరుట్ల , బెండపల్లి యూత్ కోరుట్ల , ఎన్ ఎన్ వెల్ఫేర్ సొసైటీ కోరుట్ల,కోరుట్ల ఇందాదుల్ గరీబోక దాత,టీం ఎస్ఎంఎస్ మెట్ పల్లి కురుమ తిరుపతి బ్లడ్ డోనర్,అక్సా యూత్ వెల్ఫేర్ సొసైటీ కోరుట్ల,ఈద్గా మస్జిద్ వెల్ఫేర్ సొసైటీ కోరుట్ల,తో పాటు మొహమ్మద్ రియాజ్ జగిత్యాల్,ఆమీర్ ఖాన్,షా ఖాన్, ఉదయ్ కుమార్,అబూబకర్ సిద్దిక్,ఎం ఏ రషీద్,సుజాయిద్ అలీ,ఎం ఎం డయాగ్నటిక్ సెంటర్ మసిఉద్దీన్ – మొబిన్, ఇమ్రాన్ ,అతిక్,నాగరాజు,రియాజ్,ఇస్తే కార్ జుబేర్,అబ్దుల్ రెహమాన్,వినయ్, శానవాస్,ఇమ్రాన్లకు అవార్డులతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు

## బహుజనులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

### రాజకీయాలకతీతంగా సంఘాన్ని బలపరుద్దాం: బోయి వెంకటరమణ



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 23 ఈరోజు తెలంగాణ రాష్ట్ర దళిత గిరిజన హక్కుల సమితి రాష్ట్ర సమావేశం త్రిశూల్ కన్వెన్షన్ హాల్ అంబర్ పేట లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డిఎన్ నర్సింగరావు, రాష్ట్ర అధ్యక్షులు బోయి వెంకటరమణ, ఉపాధ్యక్షులు తుడి మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారసంగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బండి ప్రవీణ్, ఉప కార్యదర్శి ఎన్నమల శరత్ బాబు, దేవానంద్, కోశాధికారి జటావత్ రమేష్ నాయక్, న్యాయ సలహాదారుడు గా పి.కృష్ణయ్యను,రాష్ట్ర నాయకులు, %వీ% మురళి గారు, కొమ్ము అంజయ్య గారు, సుక్క మల్లేష్ గారు, రాత్లావత్ గోపాల్ గారు, మురారి లక్ష్మి నర్సింహా గారు, నిర్మల గారు, సుజాత గారు, అవంగా సునీత గారిని,నియమించడం జరిగింది,ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బోయి వెంకటరమణ మాట్లాడుతూ రాజకీయంగా ఆర్థికంగా దళిత బహుజన గిరిజన బిడ్డలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మనమందరం బలోపేతం అవుతామని రాజకీయాల కతీతంగా మనమందరం ఒక తాటిపై కొచ్చి మన హక్కులకై పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## దేవరకొండలో చెరువులో నీట మునిగి యువకుడు మృతి

### ముగ్గురిని ప్రాణాలు కాపాడిన యువకులు.. శివ సాయి గల్లంతు మృతి

దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్ : సరదాగా చెరువు దగ్గర గడపడానికి తల్లిదండ్రులతో వెళ్లిన విద్యార్థులు యువకులు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. పట్టణానికి చెందిన గోలి సత్యనారాయణ జ్యోతిల దంపతుల కుమారుడు శివ సాయి వికారాబాద్ లో పాలిటెక్నికల్ విద్యనభ్యసిస్తున్నాడు దీపావళి సెలవులు కావడంతో శనివారం సాయంత్రం దేవరకొండకు వచ్చాడు.ఆదివారం సెలవు కావడంతో దేవరకొండ పట్టణానికి చెందిన గోలి సత్యనారాయణ జ్యోతి దంపతుల తోపాటు మరికొంతమంది తల్లిదండ్రులతో కుమారుడు శివ సాయి , నామని స్నేహిత ,గోలి అజయ్ నామని శ్రీరామ్ ,అంతా కలిసి ఆదివారం పర్వత రావుచెరువుకు చేరుకున్నారు. స్నానాలు చేస్తుండగా నలుగురు విద్యార్థులు చెరువులో ప్రమాదవస్తు ఈత రాకపోవడంతో చెరువులో దిగి ఈత కొట్టారు. ఇంతలో నలుగురు మునిగిపోవడంతో ఒక్కసారిగా కేకలు వేయడంతో స్థానికంగా ఉన్న బద్దె కృష్ణయ్య దండు అశోక్ చాకచక్యంగా ముగ్గురు విద్యార్థులను బయటకు తీశారు. గోలి శివ సాయి ( 17 ) చెరువులో మునిగిపోయాడు రెండు గంటలు ఫైర్ పోలీస్ యువకులు గాలింపు చర్యలు చేపట్టగా తేలిన శివ సాయి మృతి చెందాడు. మిగతాజీవుగా చూసిన కుమారున్ని తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. దీపావళి సెలవు సెలవులకు అని శనివారం సాయంత్రం ఇంటికి వచ్చాడని అందరం కలిసి సరదాగా చెరువుకు వెళితే తిరిగిరాని లోకానికి వెళ్లాడని తల్లి జ్యోతి రోదిస్తున్న దృశ్యాన్ని ప్రతి ఒక్కరి కంట నీరు పెట్టించింది. చదువులో చురుకైన శివ సాయి



కండ్ల ముందే చెరువులో పడి కాపాడలేకపోయామని తల్లిదండ్రులు రోదిస్తున్నారు. నలుగురు విద్యార్థులు చెరువులో పడగా ముగ్గురు విద్యార్థులని బద్దె కృష్ణయ్య దండు అశోక్ కాపాడగలిగారు మరొక విద్యార్థి శివ సాయిని కాపాడలేకపోయామని బాధతో తెలిపారు. ప్రమాదకరంగా మారిన చెరువు వద్ద ఈత రాకుండా చెరువులో దూకడంతో ప్రమాదం వాటిలిందని పట్టణ ప్రజలు అంటున్నారు. పోలీసు వాహనంలో తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## సదర్ సమ్మేళనం లో పాల్గొన్న ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగపురం శ్రీనివాస్ రెడ్డి

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల%శీ% చుక్కాపూర్ గ్రామపంచాయతీలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేలానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టమ్మ, మార్కెట్ డైరెక్ట్ రమేష్ నాయక్, మాజీ ఎంపిటిసి యాదయ్య, రంగారెడ్డి, యాదవ్ నాయకులు శ్రీశైలం, శేఖర్, చంద్రయ్య, రాములు, కుమార్, యాదయ్య, బిక్షపతి, మల్లయ్య, పర్వతాలు, యాదవ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం

జడ్చర్ల : రాజాపూర్ మండల కేంద్రంలో పెద్ది బుచ్చయ్య(75) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయన్ని TRS పార్టీ యువనేత చింపోడ్ అభిమన్యు రెడ్డి తెలియజేయగా వెంటనే స్పందించి సంతాపాన్ని ప్రకటించి, అంత్యక్రియలకు 5000 రూపాయల ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హన్మగళ్ళ నర్సింహులు, AMC డైరెక్టర్ వనపర్తి దేవేందర్, %ు=ూ% సీనియర్ నాయకులు వనపర్తి సత్తయ్య, మున్నూరు యాదయ్య, టంకారి శ్రీను, టంకారి నవీన్, హరిబాబు, వెంకటేష్, అనిల్, ఆనంద్, నారాయణ, పురుగుల గోపాల్ మరియు గ్రామస్తులు, TRS పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and
Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038

# రాహుల్ గాంధీగారి భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

**జిన్నారం మరియు గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో - కాట శ్రీనివాస్ గౌడ్**

**సమావేశంలో తెరాస పార్టీ నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు.**








వార్త మిర్రర్ అక్టోబర్ 23 పటాన్ చెరువు సర్కిల్ : తెలంగాణ లో రాహుల్ గాంధీ గారి భారత్ జోడో యాత్ర లో భాగంగా 02-11-2022 బుధవారం నాడు పటాన్ చెరువు నియోజకవర్గానికి యాత్ర చేరుతుంది. ఈ సందర్భంగా మాధారం గ్రామం నుండి ఎం పి ఆర్ ఆర్ గార్డెన్స్ వరకు బైక్ ర్యాలీగా వెళ్లి గుమ్మడిదల మరియు జిన్నారం మండల నాయకులతో, కార్యకర్తలతో ఎం పి ఆర్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన సమావేశంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో అన్నారం, గుమ్మడిదల మరియు జంగంపేట్ గ్రామాలలోని తెరాస పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్త భారీ సంఖ్యలో పాల్గొని పాదయాత్ర ను విజయవంతం చేయాలని, రారున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రెసిడెంట్స్ వీరారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, జనాభాయి, గోవర్ధన్ గౌడ్, నాయకులు పెంట రెడ్డి, జయశంకర్ గౌడ్, రాజు గౌడ్, పుట్ట నర్సింగ్, సర్పంచ్ నీలమ్మ, ఉప సర్పంచ్ మురళి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వినయ్, సత్యనారాయణ, సీతారామ్, శంకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

**గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యా నీ పెంచుకోవడానికి రాష్ట్ర స్థాయి క్రీడలు ఉపయోగపడతాయిుు**




మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని విద్యానగర్లో నూతనంగా నిర్మించిన క్లియర్ స్పోర్ట్స్ ఏరిన క్రీడా ప్రాంగణంలో ఐదు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి అండర్ 13 బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ ఆదివారంతో ముగిశాయి. ఆదివారం జరిగిన మొదటి , రెండవ, మూడవ, నాలుగు స్థానాలకు జరిగిన పోటీలు జట్టుల మధ్య జరిగిన పోటీ హెూరా హెూరీ గా జరిగింది. పోటీలు చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని పోటీలను వీక్షించారు. ఫైనల్ పోటీల సందర్భంగా మిర్యాలగూడ డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, వన్ టౌన్ సిఐ సురేష్ ఇందాక లను అర్థం చేసుకున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను తెలంగాణ మండలి చైర్మన్ టీ వెంకటేశ్వర్ రెడ్డి, టి ఎస్ ఐ ఐ సి చైర్మన్ బాలమల్లు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి రంగారావు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఎరీనా నిర్వాహకులు కోచ్ మారబోయిన రామకృష్ణ, నేతి రాహుల్, ఈ చూరి శ్రీనివాస్ క్రీడల నిర్వహణ కర్త రంగా శ్రీధర్, పి డి కన్నబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన వారి వివరాలు**

బాలికల సింగిల్స్ ఫైనల్ హెచ్ ఆరాధ్య రెడ్డి- చదరం హాసిని ల మధ్య జరిగిన పోటీ లో 21- 10,21-12 స్కోర్ తో ఆరాధ్య రెడ్డి గెలిచింది. సింగిల్స్ బాలుర ఫైనల్ పోటీ సూర్యాపేట జిల్లాకు చెందిన బి ,నిషిత్21-17,21-19 స్కోరుతో వి, శశాంక్ పై గెలుపొందారు.

# వృత్తిదారుల సంక్షేమానికి పనిచేస్తున్న ప్రభుత్వం

**మంత్రి గంగుల కమలాకర్**



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : సేవ వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రజక, క్షవరవృత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ సంఘాలు ముద్రించిన ఎన్నికల ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వృత్తిదారుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే సేవావృత్తుల్లో కొనసాగుతున్న రజక,క్షౌర వృత్తిదారులకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించేందుకు రెండు ఎకరాల చొప్పున భూమి కేటాయిస్తూ రూ.5 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మంజూరి పత్రాలను ఆయా సంఘాల నేతలకు అందజేశామన్నారు. ఉచితంగా విద్యుత్తు అందించేందుకు 250 యూనిట్లను ప్రారంభించామన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి,జయంతి కార్యక్రమాలను ప్రభుత్వమే నిర్వహిస్తుందన్నారు. ఆయా వృత్తుల్లో ఆధునీకరణ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆధునిక పరికరాలను రుణాలను, రుణాలను అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడారు. చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాద బిజెపిని ఓడించాలన్నారు. తెలంగాణ గడ్డపై బీజేపీ ఉండకూడదన్నారు. మతోన్మాద బిజెపిని ఓడించేందుకు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ, చౌరవృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ ప్రసాదం విష్ణు,రజక సంఘం నాయకులు ఉప్పల ఆంజనేయులు,ఉప్పల శ్రీనివాస్, రాచకొండ నరసింహ, క్షవరవృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు శికిలమట్ల ప్రభాకర్,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య తదితరులున్నారు.

## వాగ్వాదాల మధ్య రెండు పడక గదులకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికను అధికారులు డ్రా ద్వారా ప్రకటించారు.



వార్త మిర్రర్ ప్రతినిధి అందోల్ : వాగ్వాదాల మధ్య రెండు పడక గదులకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికను అధికారులు డ్రా ద్వారా ప్రకటించారు. ఇదిలా ఉండగా ప్రజాప్రతినిధులు లబ్ధిదారులను ఏ విధంగా ఎంపిక చేశారంటూ అధికారులను నిలదీస్తూ డ్రా ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీస్ అధికారులు శాంతింప చేసే ప్రయత్నం చేసిన ఫలించలేదు. ప్రజా ప్రతినిధులు ఒక్కసారిగా నిలదీయడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి చేసింది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు కార్యక్రమం శనివారం సంగుపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు డబుల్ బెడ్ రూమ్ లోకి సంబంధించిన జాబితాను ఏ విధంగా తయారు చేశారంటూ ప్రశ్నించారు. ఏ వార్డులో సమావేశాలు నిర్వహించకుండా జాబితాను ఎలా తయారు చేశారంటూ పట్టుబట్టారు. మొత్తం మీద లబ్ధిదారుల జాబితాలో అవకతవకలు ఉన్నాయంటూ వారు మండిపడ్డారు. ఈ డ్రా పద్ధతి ద్వారా కాకుండా నేరుగా వార్డుల్లోకి వెళ్లి నిజమైన అర్హులని గుర్తించి ఇవ్వాలని అనర్హులకు ఇస్తే ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. పద్ధతి నచ్చడం లేదని కార్యక్రమాన్ని బైకాట్ చేస్తున్నట్లు ప్రకటించి ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ప్రభుత్వానికి అధికారుల పని తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఒకపక్క లబ్ధిదారులు మరొక పక్క ప్రజాప్రతినిధుల నిరసనలు కొనసాగుతున్న అధికారులు మాత్రం డ్రా ప్రక్రియ పద్ధతిని ఆపకుండా కొనసాగించి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికలను పూర్తి చేశారు.

## సంగారెడ్డి జిల్లా మేదరి మహేంద్ర సంఘనికి నూతనంగా ఎన్నికైన కమిటీకి ఎంపిక పత్రాలు



సంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా మేదరి మహేంద్ర సంఘనికి నూతనంగా ఎన్నికైన కమిటీ కి ఎంపిక పత్రాలు అంద చేస్తున్న ,సంగారెడ్డి పురపాలక సంఘము చైర్ పర్సన్ శ్రీమతి బొంగుల విజయ లక్ష్మి రవి. సంగారెడ్డి జిల్లా కేంద్రం అర్యన్ గార్డెన్ ఫంక్షన్ హాలులో జరిగిన సంగారెడ్డి జిల్లా మేదరి మహేంద్ర సంఘం ఎన్నికలకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ మతి బొంగుల విజయ లక్ష్మి రవి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ జిల్లా లోని మేదరి మహేంద్ర కులం అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున మా వంతు సహకరనికి కృషి చెస్తమని అన్నారు .నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎనిమి గాండ్ల అంబాదస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శ్రీధర్ మహేంద్ర, కోశాధికారి పులి రాజేష్, ప్రచార కార్యదర్శి తొకల లక్ష్మి నారాయణ లను షెలువ పూలమాల వేసి అభినందించారు. ఎత్తింది కార్యక్రమనికి ఎన్నికల అధికారులు పులి రాజన్న,సైబా కుమార్, రాష్ట్ర పరిషిలకులు మురళి కృష్ణ, పుట్టా యాదగిరి, తుమ్మల శ్రీనివాస్, కోన రాజా శేఖర్,జొర్రిగల శ్రీధర్ , జిల్లా నాయకులు తొకల శ్రీశైలం, సత్యనారాయణ, ఆంజనేయులు,రమేష్, మంగమ్మ,సరిత, విజయ, జగదంబా, బిక్షాపతి, లోక్ దాస్, మల్లాయ్య, కృష్ణ,ప్రమోద్,శ్రీకాంత్, అనిల్, గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## నా కార్యకర్తలే నా బలం

**దీపావళి కానుకగా మహిళా కార్యకర్తలకు చీరల పంపిణీ**

**బీజేపీ సీనియర్ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి**

వార్త మిర్రర్ అక్టోబర్ 23 బొల్లారం మున్సిపల్ సర్కిల్ : బొల్లారం బిజెపి పార్టీ కార్యాలయంలో దీపావళి పండుగ కానుకగా 300 వందలు మహిళా కార్యకర్తలకు చీరల పంపిణీ చేసిన అనంతరం ప్రముఖ సంఘ సేవకుడు, సామాజిక వెత్త, మానవతావాది, బీజేపీ సీనియర్ నాయకుడు కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి మాట్లాడుతూ నా కార్యకర్తలే నా బలం , పార్టి కోసం క్రృషి చేసి పార్టీని అధికారంలోకి రావడానికి క్రృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు, తాను పేద ప్రజల కోసం చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి తనకు అండదండలు ఎల్లవేళలా అందజేస్తూ నా అక్క చెల్లెళ్లు కు వారికి ఎంతచేసినా తక్కువే అని అన్నారు. కుల, మతాలకు, రాజకీయలకు అతీతంగా పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ బిజెపి నాయకులు మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ లెక ఇబ్బందులు పడుతున్న అమంగల్ మున్సిపాలిటీ ప్రజలు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి ఆమనగల్ పట్టణంలో 30 పడకల గవర్నమెంట్ హాస్పిటల్ నందు డాక్టర్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఈరోజు యాక్సిడెంట్ తో ఒక అబ్బాయి వస్తే ట్రీట్మెంట్ చేయాలని స్థితిలో గవర్నమెంట్ హాస్పిటల్ పడి ఉంది పట్టించుకోలేని గవర్నమెంట్ కనీసం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకొని చూడమంటున్న ఆమనగల్ మున్సిపాలిటీ ప్రజలు



## మీర్పేటలో మొక్కల పంపిణీ

బాలాపూర్, వార్త మిర్రర్ : హరిత హారం కార్యక్రమంలో భాగంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 16 వార్డు డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్ ఎక్స్ రోడ్డు దగ్గర ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ శ్రీ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్ తెలంగాణ బంజారా సమితి నాయకులు దీప్ లాల్ చౌహాన్ విచ్చేసి వివిధ కాలనీల నివాసులకు మొక్కలు పంపిణీ చేశారు. ఆకుల హరీశ్, మేకల యాదగిరి, మున్నేం రెడ్డీ , కైలాసం, రమణరాజు, రామకృష్ణ, కాశి నాథ్, సత్యనారయణ, చంద్రు నాయక్ , పూర్యానాయక్, విజయభాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పెద్దిరెడ్డి, గోపాల్ యాదవ్, లచ్చిరాం నాయక్, సహదేవ్ , సురేందర్, బిక్షపతి , స్వరూప, సుగుణ, భాగ్యలక్ష్మి, పార్వతి, శ్రీకాంత్, బాలమణి, వివిధ కాలనీల నివాసులు మహిళలు పాల్గొన్నారు



## రాహుల్‌కు ఘన స్వాగతం పలికిన బడంగ్ పేట నేతలు

బాలాపూర్, వార్తా మిర్రర్ : భారత్ జోడో పాదయాత్ర తెలంగాణ రాష్ట్రంలోకి నారాయణ్ పెట్ జిల్లా మక్తల్ లో ఉదయం 8 గంటలకి ప్రవేశించిన సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, అతనితో పాటు నడుస్తున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానుల అందరికి బదంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున మక్తల్ కి బయల్దేరి వెళ్లి ఘన స్వాగతం పలికారు. కర్ణాటక రాయచూర్ నుండి మక్తల్ వద్ద ఉన్న కృష్ణ నది బ్రిడ్జి మీదుగా తెలంగాణ రాష్ట్రంలో ఉదయం అడుగు పెట్టిన రాహుల్ గాంధీ కి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సి ఎల్పీ నేత బట్టి విక్ర మర్క ఇతర రాష్ట్ర కాంగ్రెస పార్టీకి చెందిన నాయకులు వేల మంది కార్యకర్తలు అభిమానులు పాల్గొని రాహుల్ గాంధీ కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి , బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింతా పారిజాత నరసింహా రెడ్డి , పార్టీ అధ్యక్షుడు పెద్ద బావి వెంకట్ రెడ్డి , కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,సంతోష శ్రీనివాస్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు అమృత , పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి, బలగొని జంగయ్య, నరహరి గౌడ్, ఇక్కే శ్రీను,మల్గారి శ్రీధర్ రెడ్డి, పన్నల రాజేందర్ రెడ్డి, చల్లా బాల్ రెడ్డి, సయ్యద్ అబ్జాల్, యాదయ్య , తేకుల సుధాకర్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన జడ్పీటిసి అనురాధ పత్యా నాయక్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో భవాని గార్డెన్స్ లో జంతుక చందన రాజు గార్ల చి. భవిత చి. యోగిత లకు నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ఆమనగల్ మున్సిపాలిటీ కన్వీనర్ పత్య నాయక్ అమంగల్ టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ డైరెక్టర్ రమేష్ నాయక్ రైస్ ఎల్ నాయక్ కుటుంబ సభ్యులు రాజు కిరణ్ పాల్గొనడం జరిగింది

## ప్రైవేట్ కళాశాలలో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి :యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు



దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్ : ప్రైవేట్ కళాశాలకు పర్మిషన్ లేకున్న దాదాపు 100 నుండి 200 మంది విద్యార్థుల సర్టిఫికేట్లు తీసుకొని వారి జీవితలతో చెలగాటం ఆడుతున్నారని,ప్రైవేట్ కళాశాల యాజమాన్యాల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇంటర్మీడయట్ కళాశాల లో చేరే తేదీని రాష్ట్ర ప్రభుత్వం ముగించింది. అయినా ప్రైవేట్ కళాశాలకు పర్మిషన్ ఇంకా రాలేదు. కళాశాల యజమాన్యం విద్యార్థులు ఇచ్చిన సర్టిఫికెట్లను తిరిగి ఇచ్చేందుకు వారు స్పందించడం లేదు. విద్యార్థులు జాయిన్ అవడానికి సరైన తేదీ లేక తమ భవిష్యత్ ఏమవుతుందో అని తెలియక సతమతం అవుతున్నారు అని ఆయన అన్నారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వ్యవరించిన డీఐఈఓ ను తొలగించి విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మరొక్క అవకాశం ఇస్తే విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరే అవకాశాన్ని ఇవ్వాలని తెలిపారు....



## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 23 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి గాంధీనగర్ కాలనీలో కోనాపురం రుకుణమ్మ (65)గత కొద్ది కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి 5,000 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎడ్మ భోజిరెడ్డి ,పడకంటి దుర్గయ్య, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గణేష్,హసన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## హోప్ డైలీ ఆరోగ్య మిల్క్ సెంటర్ ప్రారంభించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 23 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని హెచ్.ఏ.ఎల్ రాఘవేంద్ర కాలనీ లో సతీష్ నూతనంగా ఏర్పాటు చేసిన హోప్ డైలీ ఆరోగ్య మిల్క్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి మిల్క్ సెంటర్ ను ప్రారంభించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి, ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కుంట సిద్ధి రాములు , జనరల్ సెక్రటరీ తోకలా నగేష్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ దిడ్డి మల్లేష్, చింతనూరి రాజు, తోకల కనక రెడ్డి, కట్టెల రమేష్, అర్జున్ లాల్ ,ఆనంద్ సింగ్, 128 చింతల్ డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ కుమార్, నార్లకంటి ప్రతాప్, వేముల రమేష్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## యాదవ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న సంస్థాన్ సర్పంచ్ శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ : యాదవ ఆత్మీయ సమ్మేళనంలో శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేసీఆర్ లక్ష్యాన్ని పూర్వలేని బిజెపి మునుగోడు ఉప ఎన్నికని తెచ్చింది అన్నారు మునుగోడు నియోజకవర్గం లో ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమిన ఘనత కేసీఆర్ దేనిని అన్నారు ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి చైర్మన్ జంగారెడ్డి యాదవ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# కోతకు గురైన మట్టి రోడును తాత్కాలికంగా మరమ్మతులు చేసిన సర్పంచ్, ఎంపీటీసి, గ్రామ రైతులు

వార్త మిర్రర్, కోరుట్ల 23 : కోరుట్ల మండలం కల్లూరు గ్రామములో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కోతకు గురైన పాల చెరువు వెల్లే మట్టి రోడును పరిశీలిచింన గ్రామ సర్పంచ్ అలాగే రైతులు, వివిధ కూల సంఘాల నాయకులు మరి కొన్ని రోజులలో వరి ధాన్యం కోతలు కోయడానికి సిద్ధమైన తరుణంలో ఆ రహదారి ద్వారా వరి ధాన్యము, వరిగడ్డిని ఆ దారి వెంబడే రవాణా చేసే అవకాశం ఉందని మరొక దారి లేనందున తత్కాలికంగా జెసిబి సహాయంతో రోడ్డును మరమ్మతులు చేసిన గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, ఎంపీటీసీ లత రమేష్, రైతులు దేవయ్య, ఎండి నిజాముద్దీన్, పెద్ద మల్లయ్య, రాజ మల్లయ్య, జగన్ రావు, దొంతుల దేవేందర్, శ్రీనివాస్ సోమిశెట్టి నడిపి గంగారాం, రాజారెడ్డి, నత్తి మహేష్, సంకే శంకర్, పుల్లూరి నర్సయ్యలు పాల్గొన్నారు.ఇటీవలే ఈ యొక్క రోడ్డు సాతారం అలాగే గుండంపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిగా ఉన్నందున స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకి సంబంధిత అధికారులకు ఎస్టిమేషన్ సహా వినతిపత్రం సమర్పించినట్లు గ్రామ సర్పంచ్ అంజయ్య తెలిపారు.



# దేవరకొండ నియోజకవర్గ, జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### అందరి బతుకుల్లో అలుముకున్న అజ్ఞానపు చీకట్లు వైదొలగాలి
### మంచిపై చెడు సాధించిన విజయానికి ప్రతీక దీపావళి పండుగ
### దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్ : దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో సుఖ సంతోషాలతో ఇంటిల్లిపాది దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అందరి బతుకుల్లో అలుముకున్న అజ్ఞానపు చీకట్లు వైదొలగాలని కోరారు. అందరి కుటుంబాల్లో దీపావళి దివ్య కాంతులు వెలగాలని కోరారు. మంచిపై చెడు సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయుర్ ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అందరి కష్టాలు వైదొలగాలని కోరారు. దీపాన్ని పరబ్రహ్మ స్వరూపంగా, మనో వికాసానికి, ఆనందానికి, సద్గుణానికి నిదర్శనంగా భావిస్తారని అన్నారు. అందుకే, దీపావళి రోజున లక్ష్మీ దేవిని ఆరాధిస్తారని అన్నారు. దీపావళి అంటే దీపాల వరుస అని, దీన్ని రెండు రోజుల పాటు నిర్వహించుకుంటారని చెప్పారు. ఆశ్వయుజ అమావాస్య రోజున దీపావళి...ఆశ్వయుజ బహుళ చతుర్ధశిని నరక చతుర్ధశిగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు. ప్రతి శుభకార్యంలో ముందుగా జ్యోతిని వెలిగించి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

## స్టాలియన్ ఎక్స్ ట్రీమ్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 23 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గోదావరి హోమ్స్ సుచిత్ర మెయిన్ రోడ్ లో అభి మరియు సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన స్టాలియన్ ఎక్స్ ట్రీమ్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి జిమ్ ను ప్రారంభించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో గోదావరి హోమ్స్ ప్రెసిడెంట్ మాధవ్ రెడ్డి, గాయత్రి నగర్ ప్రెసిడెంట్ సుమేర్ సింగ్, గణేష్ కాలనీ ప్రెసిడెంట్ వేముల రమేష్ ,132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు పులి బలరాం,128 చింతల్ డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ కుమార్, నార్లకంటి ప్రతాప్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## కూల్చివేత్తల్లో రెవెన్యూ అధికారుల పక్షపాతం ఎందుకో: సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేశ్




వార్త మిర్రర్ అక్టోబర్ 23 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : గాజుల రామారాం డివిజన్లో రెవెన్యూ అధికారుల తీరు పై రెండు వర్గాల వారు మా ఇండ్లను కూల్చారు,మరి ఆవతలి వారి ఇండ్లను ఎందుకు కూల్చలేదు అని అనడం,అనంతరం ఇరు వర్గాల వారు బాహాబహి వరకు వెళ్లడం చూస్తుంటే సిగ్గుపడాల్సిన విషయమన్నారు. అధికారుల కూల్చివేతలు చూస్తుంటే ఒకరివి ఎక్కువ,ఒకరివి తక్కువ, మరి కొందరివైతే అసలే కూల్చివేయ్యట్లేదని ఇందులో కూడా పక్షపాతం ఎందుకో అర్థం కావట్లేదని, అధికారుల లాలూచీ వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా అక్కడి అక్రమ నిర్మాణాలన్నీ కూల్చివేసి ప్రభుత్వ భూములను కాపాడాలని లేకపోతే సీపీఐ ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అధికారులు పేద ప్రజల వైపు ఉంటారో,కబ్జాదారుల వైపు ఉంటారో తేల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన కొయ్యలగూడెం యువత

వార్త మిర్రర్ జర్నలిస్ట్ 23 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు నియోజకవర్గం పరిధిలోని కొయ్యలగూడెంలో బీఆర్ఎస్ లోకి బీజేపీ నేతల చేరికల పరంపర కొనసాగుతూనే ఉంది మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సమక్షంలో రెండు రోజుల క్రితం పెద్ద ఎత్తున బీజేపీ యువత చేరిన విషయం తెలిసిందే తాజాగా ఈరోజు గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు బైరు కిషోర్, ఒంటెద్దు శివ, గుంటి నాగేందర్ తో పాటు పలువురు యువకులు భారీగా ఎమ్మెల్సీ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



### దేశ స్వతంత్రం కోసం ఆనాడు.. దేశ సమైక్యత కోసం ఈనాడు

# రాహుల్ గాంధీతో కలిసి అడుగేద్దాం



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 23 : భారత్ జోడో యాత్రలో పాల్గొందామని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు గోడ పత్రికను ఆవిష్కరించారు కల్వకుంట్ల సుజిత్ రావు వారి మెట్ పల్లి నివాసంలో మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానమంత్రిగా చేసి ఇందిర గాంధీ తుపాకీ తూటలకు భారత దేశనికోసం ప్రాణాలర్పించిన ఘనత ఇందిరమ్మది బారత దేశ సమైక్య కొరకు దేశ అభివృద్ధి కొరకు మానవ బాంబులకు బలైన రాజీవ్ గాంధీ ఈనాడు దేశ సమైక్యత కోసం రాహుల్ గాంధీ,కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర చేస్తున్న సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం నుండి అత్యధికంగా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలపాలని కల్వకుంట్ల సుజిత్ రావు, పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిపిసిసి పిషేర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కిసాన్ సేల్ జిల్లా కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, ఉమ్మడిజిల్లా మత్స్యపారిశ్రామిక డైరెక్టర్ కల్లేడ గంగాధర్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ మాజి అధ్యక్షుడు ఎ ఆర్ అక్బర్ , కూన రాకేష్, మామిడి రాజశేఖర్ రెడ్డి , ఇప్పపెల్లి గణేష్, బైడ్ల శ్రీకాంత్ ఫక్రోద్దిన్ , లోక ప్రతాప్ రెడ్డి, మొగిలి రాజేందర్ ,యం డి అన్వర్ ,గజ్జి రాజు ,అరిపేల్లి నరేష్, గౌసొద్దిన్, ఫరహన్, ఆఫ్రంజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## వెబ్ 3.0పై హైదరాబాద్‌లో జాతీయ సదస్సు

### నవంబర్ 3, 4న

### హెచ్ఐసీసీలో నిర్వహించనున్న రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ : ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో ముందున్న తెలంగాణ ప్రభుత్వం కొత్త తరం ఇంటర్నెట్ టెక్నాలజీ అయిన 'వెబ్ 3.0'పై నవంబర్ 3, 4న హెచ్ఐసీసీలో జాతీయ సదస్సును నిర్వహించనున్నది. రాష్ట్ర ఐటీ శాఖ పరిధిలోని ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించనున్నారు. మెటావర్స్, ఆర్ట్ గ్యాలరీస్, బిజినెస్ ఆఫీసెస్, గేమ్స్, కాసినోస్, మ్యూజిక్ వెన్యూస్, పేమెంట్ నెట్‌వర్స్, డీసెంట్రలైజ్డ్ ఫైనాన్స్, ఎన్ఎఫ్‌టీ సావరిన్ ఫైనాన్స్ లాంటి ఎన్నో అత్యాధునిక సేవలను వెబ్ 3.0 వేదికగా పొందవచ్చు. దాదాపు 30 ఏండ్ల క్రితం ఎన్నో పరిమితులతో ప్రారంభమైన ఇంటర్నెట్ (వరల్డ్‌వైడ్ వెబ్) కాలక్రమేణా ఎన్నో ఆధునిక సొబగులను సంతరించుకొన్నది. అలా ఇప్పుడు సరికొత్త రూపంలో తదుపరి తరం ఇంటర్నెట్ ఇంటర్నెట్ వెబ్‌గా 3.0 మనముందుకు వచ్చింది. ఇప్పటివరకు ఇంటర్నెట్ వెబ్‌సైట్లలో చూడని ఎన్నో ప్రత్యేకతలు, ప్రయోజనాలు వెబ్ 3.0లో ఉంటాయి. ఎమర్జింగ్ టెక్నాలజీల్లో అగ్రభాగాన ఉన్న కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వెబ్ 3.0లో కీలకంగా మారింది. దీనితోపాటు బ్లాక్‌చైన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) లాంటి టెక్నాలజీలను వెబ్ 3.0లో వినియోగిస్తున్నారు.




## మంత్రి గంగుల కమలాకర్‌కు వినతి పత్రం అందజేసిన మధ్యాహ్న భోజన సిబ్బంది

యాదాద్రి వార్త మిర్రర్ : మధ్యాహ్నం భోజనం వర్కర్లు మాకు జీతాలు పెంచాలని మంత్రి గంగుల కమలాకర్ కు వినతి పత్రం అందజేశారు జీతాలు సరిపోవడం లేదని ప్రభుత్వం 3000 చేస్తానని హామీ ఇచ్చిందని 5000 రూపాయలు పెంచాలని మహిళలు మంత్రిని అడిగారు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నారాయణపూర్ సర్పంచ్ శికిల మెట్ల శ్రీహరి ఎంపీటీసీ బచ్చన గోని గాలయ్య మధ్యాహ్న భోజన సిబ్బంది పాల్గొన్నారు